## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక కష్టాలు

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఈ 9 నెలల కాలంలోనే 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డిని చూసి ఊసరవెల్లులు కూడా సిగ్గుపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పాలనలో ఈ రోజు వరకు 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. లిస్ట్ అడిగితే గంటలో పంపించాను.. అయినా ఆదుకోలేదు.. స్పందించలేదు. నీ పాలన ఎలా ఉందంటే ఎన్నికల ముందు ఒక మాట, కుర్చీ ఎక్కిన తర్వాత ఒక మాట, బడ్జెట్‌లో ఒక మాట, పార్లమెంట్ ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ఒక మాట.. పూటకో మాట మాట్లాడుతున్నావ్. పొద్దు తిరుగుడు పువ్వు కంటే వేగంగా మారుతున్నవ్. ఊసరవెల్లులు కూడా నిన్ను చూసి సిగ్గుపడుతున్నాయి. ఎన్నికల ముందు ఏం చెప్పవ్.. అప్పులు తెచ్చుకోండి డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నావ్.. కుటుంబానికి ఒక్కరికే చేస్తా అని చెప్పలేదు కదా..? అని హరీశ్‌రావు నిలదీశారు. ఎన్నికలు అయిపోయాక మాట్లాడుతూ.. ఒక సంవత్సరం కడుపు కట్టుకుంటే రూ. 49 వేల కోట్ల రుణాలు మాఫీ చేసేస్తా అన్నవ్. మరి ఎందుకు కోతలు పెడుతున్నావ్.. కేబినెట్ మీటింగ్ అయ్యాక నీవే ప్రెస్ మీట్ పెట్టి రూ. 31వేల కోట్లు 41 లక్షల మంది రైతులకు మాఫీ చేస్తా అన్నవ్. బడ్జెట్‌లో చూస్తే రూ. 26 లక్షల కోట్లు పెట్టావ్.. చేసిందేమో కేవలం రూ. 17 వేల కోట్లు మాత్రమే. పార్లమెంట్ ఎన్నికల ముందు దేవుడి మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టు లోగా రుణమాఫీ పూర్తి చేస్తా అంటివి. ఇవాళ రేషన్ కార్డు నిబంధన పెట్టి.. తల్లికి, పిల్లల మధ్య గొడవ పెడితివి. కుటుంబ బందాల మధ్య చిచ్చు పెట్టినవ్. నీ దరిద్రపు గొట్టు రాజకీయం వల్ల మీ పాలనలో కుటుంబ బంధాలన్నీ కూడా చెడిపోతున్నాయి. కేసీఆర్ పాలనలో తల్లులను పిల్లలు సరిగా చూడడం లేదని 200 ఉన్న పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి కుటుంబ బంధాలను బలోపేతం చేశారు. కానీ నీవు కోతలు పెట్టడానికి రుణమాఫీ డబ్బు తగ్గించడానికి కుటుంబాల మధ్య చిచ్చు పెట్టన చరిత్ర రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ పార్టీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి

మరింత బలపడి వాయుగుండంగా మారిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోందని, రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండగా మారే అవకాశం ఉందని పేర్కొంది. ఒడిశాలోని పూరీ, పశ్చిమ బెంగాల్ లోని దిఘా మధ్య ఇది తీరం దాటొచ్చని ఐఎండీ అంచనా వేసింది. కాగా, వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని... నేడు అల్లూరి సీతారామరాజు, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఏలూరు, ఉమ్మడి కృష్ణా జిల్లా, ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వివరించింది. విశాఖ, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఇప్పుడు భారీ వర్ష సూచనతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

## అమెరికాలో రాహుల్‌గాంధీకి ఆత్మీయ స్వాగతం

ఢిల్లీ: మూడు రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలోని డల్లాస్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం లభించింది. అక్కడ ఆయనకు భారతీయ ప్రవాసులు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐవోసీ) సభ్యులు ఆయనకు ప్రేమపూర్వక స్వాగతం పలికారు. ఈ ఫొటోలను షేర్ చేసిన రాహుల్.. డల్లాస్‌లో తనకు ఆత్మీయ స్వాగతం లభించినందుకు సంతోషిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే అర్థవంతమైన చర్చలు, అంతర్ దృష్టితో కూడిన సంభాషణల్లో పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్‌గాంధీ అమెరికాలో పర్యటించడం ఇదే తొలిసారి. నేడు డల్లాస్‌లో ఉండనున్న రాహుల్ (సోమవారం), (మంగళవారం) వాషింగ్టన్ డీసీలో పర్యటిస్తారు. అంతకుముందు రాహుల్ పర్యటనపై ఐవోసీ చీఫ్ శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. ఎన్‌ఆర్‌ఐలు, సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, మీడియా, రాజకీయ నాయకులతో సహా భారతీయ ప్రవాసులు రాహుల్‌కు స్వాగతం పలికేందుకు ఆసక్తిగా ఉన్నారని, చర్చల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

## యూట్యూబ్ లో చూసి ఆపరేషన్ చేసిన నకిలీ వైద్యుడు.. బీహార్ లో బాలుడి మృతి

ఢిల్లీ : బీహార్ లో నకిలీ వైద్యుడు ఒకరు యూట్యూబ్ లో చూసి ఆపరేషన్ చేశాడు.. పద్నాలుగేళ్ల బాలుడిపై ఆయన చేసిన ప్రయోగం వికటించింది. బాలుడి ఆరోగ్యం విషమించడంతో అంబులెన్స్ లో వేరే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశాడు. మార్గమధ్యలోనే బాలుడు చనిపోవడంతో నకిలీ వైద్యుడు పారిపోగా.. మృతదేహంతో తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. బీహార్ లోని సారణ్ జిల్లాలో చోటుచేసుకుందీ దారుణం.. జిల్లా కేంద్రానికి చెందిన 15 ఏళ్ల బాలుడు కృష్ణ కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. పదే పదే వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు కుమార్ ను గణపతి హాస్పిటల్ కు తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చేర్పించిన కాసేపటికే కుమార్ వాంతులు తగ్గిపోయాయి. అయితే, అక్కడి వైద్యుడు అజిత్ కుమార్ పురి మాత్రం ఆపరేషన్ చేయాలని చెప్పాడు. వాంతులు తగ్గిపోయాయి కదా అని అడిగినందుకు తమపై కేకలు వేశాడని, డాక్టర్ నేనా, మీరా అని ఆగ్రహం వ్యక్తం చేశాడని కృష్ణ కుమార్ తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. ఆపై తమ అనుమతి తీసుకోకుండానే యూట్యూబ్ లో చూస్తూ ఆపరేషన్ మొదలు పెట్టాడని వివరించారు. ఆ తర్వాత కృష్ణ కుమార్ పరిస్థితి విషమంగా మారడంతో అంబులెన్స్ లో పాట్నాలోని పెద్దాసుపత్రికి తరలించే ప్రయత్నం చేశాడన్నారు. కొంతదూరం వెళ్లాక కృష్ణకుమార్ చనిపోవడంతో అంబులెన్స్ ను వెనక్కి తిప్పారని చెప్పారు. తిరిగి ఆసుపత్రి వద్దకు తీసుకొచ్చి మృతదేహాన్ని మెట్లపై వదిలేసి డాక్టర్ అజిత్ కుమార్ పురి పారిపోయాడన్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహానికి గురైన బాధితుడి తల్లిదండ్రులు, వారి బంధువులతో కలిసి ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం జరిగేంత వరకూ మృతదేహానికి అంత్యక్రియలు చేయబోమని తేల్చిచెప్పారు. కాగా, బాధితుల ఫిర్యాదు మేరకు డాక్టర్ అజిత్ కుమార్ పురిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్ష పడేలా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## కొంప ముంచుతున్న కొల్లేరు.. జల దిగ్బంధంలో లంక గ్రామాలు

మొదటి పేజి తరువాయి


ఇంకోవైపు రామిలేరు%ొ%ఇలా అన్ని వాగుల నుంచి వచ్చిన వరద కొల్లేరును చుట్టుముట్టింది. దీంతో కొల్లేరు జల దిగ్బంధంలో చిక్కుకుంది. వరద ఉధృతికి కొల్లేరు గ్రామాలకు వెళ్లే రహదారులు నీట మునగడంతో%ొ% రాకపోకలు బంద్ అయ్యాయి. ఏలూరు %-% కైకలూరు మెయిన్ రోడ్డును అధికారులు పూర్తిగా మూసివేశారు. భారీ వాహనాలను మాదేపల్లి , కైకలూరు దగ్గర నిలిపివేశారు. చిన ఎడ్లగాడి దగ్గర వరద ఉధృతి తీవ్రంగా ఉంది. ఇక పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు దగ్గర ఉప్పుటేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కొల్లేరు నుంచి ఉప్పుటేరులోకి భారీగా వరద వస్తుండడంతో%ొ%ఆకివీడు, చినకాపవరం, దుంపగడప, సిద్దాపురం, చినిమిల్లిపాడు గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. 140 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. పెదపాడు మండలంలో పలు గ్రామాలకు రామిలేరు వరద ఉధృతంగా వస్తోంది. గోగుంట, రాళ్లపల్లి వారిపాలెం గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఆయా గ్రామాల్లో నడుం లోతు నీటిలో వరద నీరు ప్రవహిస్తోంది. కొల్లేరు, ఉప్పుటేరులో పూడికలు తీయడంలో గత సర్కార్ నిర్లక్ష్యం వహించడంతోనే ఇవాళ ఈ పరిస్థితి వచ్చిందన్నారు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. వరద బాధితులకు సాయం అందిస్తున్నామన్నారు. ఆక్రమణలు తొలగిస్తే.. కొల్లేరు వరద నుంచి తమకు విముక్తి కలుగుతుందంటున్నారు లంక గ్రామాల వాసులు. మరోవైపు గుడివాక లంకలో గంగమ్మ తల్లికి మత్స్యకార మహిళలు పూజలు చేశారు. కొల్లేరు ఉధృతి తగ్గించి తమను కాపాడాలని మొక్కుకున్నారు. తమకు సహాయం అందించాలని ప్రభుత్వానికి కొల్లేరు వరద బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక ఉప్పుటేరు గట్లు బలహీనంగా ఉన్న చోట వరద నీరు రాకుండా ఇసుక బస్తాలు వేస్తున్నారు.

## ప్యాలస్ లో రిలాక్స్ అవుతూ ప్రభుత్వంపై విమర్శలా?

మొదటి పేజి తరువాయి

సీఎం చంద్రబాబు కష్టపడుతుండగా.. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి మాత్రం తన ప్యాలస్ లో సేద తీరుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. సహాయక కార్యక్రమాల్లో క్షణం తీరిక లేకుండా గడుపుతున్న నాయకుడిపై విమర్శలు ఎలా చేయగలుగుతున్నారని నిలదీశారు. బురద రాజకీయానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ గా మారారని లోకేశ్ విమర్శించారు. ఇలాంటి రాజకీ యాలు చేస్తూ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలని డిమాండ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా అందుకునే హుందాతనం మీకుందా జగన్ అని సూటిగా ప్రశ్నించారు. పాస్ పోర్ట్ సమస్య లేకుంటే జగన్ ఎప్పుడో లండన్ ఎగిరిపోయే వారని అన్నారు. విపత్తులతో ఇబ్బందిపడుతున్న జనాలకు ఏనాడైనా సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ పంచిన చరిత్ర ఉందా అని జగన్ ను లోకేశ్ నిలదీశారు. జగన్ సెల్ఫ్ చెక్స్ కథ అందరికీ తెలిసిందేనన్నారు. అప్పట్లో బుడమేరు ఆధునికీకరణకు చంద్రబాబు రూ.464 కోట్లు కేటాయించారని, పనులు కూడా ప్రారంభించారని లోకేశ్ గుర్తుచేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ ఆ పనులను నిలిపివేశారని, ప్రస్తుత వరదలకు కారణమయ్యారని మండిపడ్డారు. ఆధునికీకరణ, మరమ్మతు పనులను జగన్ ఆపేయగా.. ఆయన పార్టీ నేతలు దాదాపు 600 ఎకరాల భూమిని కబ్జా చేశారని చెప్పారు. బుడ మేరుకు 2022 లోనే గండి పడినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్వహణ గాలికి వదిలేశారని ఆరోపించారు. విజయవాడ నగరంలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ఆపేశారని చెప్పారు. బుడమేరు పొంగడానికి కారణం జగనేనని, ఇది జగన్ మేడ్ డిజాస్టర్ అని ఆరోపించారు. జగన్ పాలనా వైఫల్యాలు నేడు జనాలను కష్టాల్లోకి నెట్టాయని వివరించారు. సమస్యలన్నీ అధిగమిస్తామని, వరద బాధితులు అందరికీ సాయం అందించే వరకూ టీడీపీ ప్రభుత్వ యంత్రాంగం విశ్రమించబోదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

# మోడీని పెద్ద సాయమే కోరనున్న బాబు



మొదటి పేజి తరువాయి

అక్కడ ప్రతీ ఇంటికీ ప్రతీ మనిషికీ కూడా పెద్ద ఎత్తున నష్టం జరిగింది. మొత్తం మీద ఏపీలో ప్రళయాన్ని తలపించేలా వచ్చి పడిన భారీ వానలు అతి పెద్ద దెబ్బ కొట్టాయని చెపాల్సి ఉంటుంది. ఉగ్ర తుఫాను.. వందల ప్రాణాలు బలి.. వేల కోట్ల నష్టం వానలు వరదల తరువాత ఏపీ పరిస్థితి ఏంటి ఈ నష్టం ఎంత అంటే ప్రభుత్వం ప్రాథమికంగా రూపొందించిన నివేద చూస్తే భారీగానే ఉంది. ఏపీకి దాదాపుగా ఏడు వేల కోట్ల రూపాయల దాకా నష్టం వచ్చింది అని తెలుస్తోంది. ఈ ప్రకృతి విపత్తు ఏపీని సర్వ నాశనం చేయడమే కాకుండా ఏకంగా 6, 800 కోట్ల రూపాయల దాకా ఆర్థిక నష్టం కలిగించింది అని ప్రాథమిక అంచనాలు వెల్లడిస్తున్నాయి. అదే సమయంలో ప్రాణ నష్టం కూడా పెద్ద ఎత్తున జరిగింది. ఏకంగా 32 మంది మరణించినట్లు ప్రభుత్వ వర్గాల వివరాలు తెలియచేస్తున్నారు. ఇక సాధారణ ప్రజానీకం అయితే ఇళ్ళను పూర్తిగా పోగొట్టుకున్నారు. పంటల నష్టం చూస్తే కడుపు చెరువు అవుతుంది. మొత్తం ఏపీలో లక్షా 69 వేల ఎకరాలలో సాధారణ పంటలను ఈ వాయుగుండం తో వచ్చిపడిన వానలు దెబ్బతీశాయి. అదే విధంగా మరో 18 వేల ఎకరాలలో ఉద్యాన వన పంటలకూ నష్టం ఏర్పడింది. ఈ మొత్తంలో రెండు లక్షల 34 వేలకు పైగా రైతులు చేతికి అందాల్సిన పంటను కోల్పోయి దెబ్బ తిన్నారు. అదే విధంగా చూస్తే ఒక్కో శాఖలో వేల కోట్ల నష్టం సంభవించింది. రోడ్లు భవనాల శాఖకు 2,164.5 కఒట్ల రూపాయలు, జలవనరుల శాఖకు సంబంధించి రూ.1,568.6 కోట్లు, మున్సిపల్ శాఖకు రూ.1,160 కోట్లు, రెవెన్యూ శాఖకు రూ.750 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.481 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.301 కోట్లు, పంచాయతీరోడ్లకు రూ.167.5 కోట్లు, మత్స్య శాఖకు రూ.157.86 కోట్లు, గ్రామీణ నీటి సరఫరాకు 75.5 కోట్లు, ఉద్యానవన శాఖకు రూ.39.9 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.11.5 కోట్లు, అగ్నిమాపకశాఖలో రెండు వేల కోట్ల రూపాయల మేర నష్టం జరిగినట్లు ప్రభుత్వం రూపొనించిన ప్రాథమిక నివేదిక వెల్లడిస్తోంది. దీనినే కేంద్ర ప్రభుత్వానికి పంపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అంటే ఏడు వేల కోట్ల రూపాయల దాకా భారీ నష్టం ఏపీకి జరిగింది. మరి కేంద్రం ఈ మొత్తం అందించి ఆదుకుంటుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

# ముఖ్యమంత్రుల కంటిపై కునుకు కరువు!

మొదటి పేజి తరువాయి





భావించిన సమ యంలో అకస్మాత్తుగా మరోసారి అటు తెలంగాణలోనూ.. ఇటుఏపీలోనూ కూడా.. వర్షాలు కురుస్తున్నాయి. అది కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లోనే పడుతుండడం గమనార్హం. దీంతో ముఖ్యమంత్రులు.. మరోసారి కంటిపై కునుకు లేకుండా పనిచేస్తున్నారు. విజయవాడలో కుండపోత.. విజయవాడలో ఇప్పటికే వరదలతో పలు శివారు కాలనీలు నీట మునిగాయి. దీంతో లక్షల మంది జలది గ్బంధం అయ్యారు. గత ఆదివారం కుండపోత వర్షంతో ఎదురైన బుడమేరు వరద తీవ్రత వారం రోజుల పాటు.. ఇక్కడ ప్రజలకు నానా తిప్పలు చూపించింది. ఇక, శనివారం బుడమేర గండ్లకు పూడ్చి వేతలు చేపట్టారు. దీంతో ఒకింత ఊపిరి పీల్చుకోవచ్చని అనుకున్నా.. ఆ వెంటనే భారీ వర్షాలు కుమ్మేస్తున్నాయి. శనివారం మధ్యాహ్నం నుంచి కురుస్తున్న వర్షాలతో మళ్లీ వరద ముంపు పెరిగిపోయింది. దీంతో సీఎం చంద్రబాబు విజయవాడలో శనివారం రాత్రి ప్రెస్ మీట్ పెట్టారు. అనంతరం.. మరోసారి వరద పెరుగు తోందన్న సమాచరంతో అక్కడకు వెళ్లే ప్రయత్నం చేశారు. కానీ, అధికారులు వద్దనడంతో ఆగిపోయి.. అక్కడికక్కడే మరోసారి డ్రోన్ విజువల్స్‌ను పరిశీలించారు. ఖమ్మంలో మరింత దారుణం.. తెలంగాణలోని ఖమ్మంలో మరోసారి దారుణం చోటు చేసుకుంది.. వరదలు తగ్గి.. ప్రజలు అంతో ఇంతో ఊపరి పీల్చుకుంటున్న సమయంలో మరోసారి ఆకస్మిక వర్షాలు.. ముంచెత్తాయి. శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో మళ్లీ వరద ప్రభావం పెరిగిపోయింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచే ఇక్కడి సమస్యను సమీక్షించారు. ఆ వెంటనే డిప్యూటీ సీఎం, ఖమ్మం జిల్లాకే చెందిన భట్టి విక్రమార్కను రంగంలోకి దింపారు. భట్టి సహా మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ నుంచి హుటాహుటిన ఖమ్మానికి పయనమ య్యారు. మున్నేరు వాగు మరోసారి పొంగే ప్రమాదం ఉందని భావించిన మంత్రులు అధికారులను సైతం నిద్ర లేపారు. మొత్తంగా.. అటుఏపీ, ఇటు తెలంగాణలో ముఖ్యమంత్రులకు గత వారం రోజులుగా నిద్రలే కపోవడం గమనార్హం.

## హైడ్రా రానక్కర్లేదు.. ఆ షెడ్‌ను మేమే తొలగిస్తాం

మొదటి పేజి తరువాయి






హైడ్రా నోటీసులు నిజమేనని తెలిపారు. జయభేరి ఎక్కడా, ఎప్పుడూ ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదుతోనే హైడ్రా అధికారులు తమ సైట్‌కు వచ్చి పరిశీలించారని తెలిపారు. తమ రేకుల షెడ్డు బఫర్ జోన్‌లో మూడు అడుగుల మేర ముందుకు వచ్చినట్టు గుర్తించారని పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని రంగలాల్‌కుంట చెరువు బఫర్ జోన్‌లోకి ఈ షెడ్ వస్తుందని చెప్పారు. ఆ షెడ్‌ను తామే తొలగించేస్తామని, హైడ్రా రానక్కర్లేదని వివరణ ఇచ్చారు. నిజానికి ఈ షెడ్ తొలగించేందుకు జయభేరికి హైడ్రా 15 రోజుల సమయం ఇచ్చింది. లేదంటే తామే తొలగిస్తామని హెచ్చరించింది. దీంతో స్పందించిన మురళీమోహన్ ఈ వ్యాఖ్యలు చేశారు. హైడ్రా రానక్కర్లేదని మంగళవారం సాయంత్రం లోపు తాత్కాలిక షెడ్‌ను తొలగిస్తామన్నారు. తాను 33 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నానని, ఏనాడూ అక్రమాలకు పాల్పడలేదని చెప్పారు.

## వారికి గుడ్ న్యూస్.. ఆ ఇళ్లను కూల్చబోం..

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలు, చెరువులు, ఎఫ్‌టియల్ పరిధిలో కట్టిన బిల్డింగులపై హైడ్రా చర్యలు తీసుకుంటోంది.. అటు బౌరంపేట.. ఇటు బోరబండ.. కబ్జాలు, అక్రమ కట్టడాలు.. అడ్డదారిలో అనుమతులు తీసుకొచ్చి కట్టిన బిల్డింగులన్నింటిని హైడ్రా కూల్చివేస్తోంది.. ఆదివారం ఉదయం నుంచి బోరబండ సున్నం చెరువు దగ్గర కూల్చివేతలు జరుగుతున్నాయి. తమ భవనాలను కూల్చొద్దంటూ కొందరు బాధితులు అక్కడికి వచ్చి నిరసన తెలిపారు. దీంతో అక్కడి నుంచి వారిని పోలీసులు తరలించారు. కాని అక్కడ ఉన్న చిన్న గుడిసెలు, షటర్లు కూడా హైడ్రా కూలగొట్టడంతో అక్కడ నివసించే వారు ఒక్కసారిగా వచ్చి పెట్రోల్ పోసుకుని నిరసన తెలిపారు. బోరబండ సున్నం చెరువు ఎఫ్‌టియల్ పరిధిలో కట్టిన బిల్డింగులను కూల్చేస్తోంది హైడ్రా. సున్నం చెరువు విస్తీర్ణం 26 ఎకరాలు అందులో.. దాదాపు ఐదు ఎకరాల్లో కబ్జా జరిగిన బిల్డింగ్స్‌తోపాటు.. షెడ్లు, బౌండరీ గోడలు కూల్చేస్తున్నారు. పదుల సంఖ్యలో నిర్మించిన షెడ్లను జేసీబీల సాయంతో తొలగిస్తున్నారు. అయితే కొందరు యజమానులు హైడ్రా కూల్చివేత ప్రదేశాలకు చేరుకుని తమ బిల్డింగులు కూల్చవద్దని వేడుకున్నారు. తమ దగ్గర అన్నిరకాల డాక్యుమెంట్లు ఉన్నాయంటూ.. ఎఫ్‌టియల్ పరిధిలో ఉన్నా.. రీసర్వే కోసం హైకోర్టులో కేసు నడుస్తోందని.. ఈలోపే కూల్చేయడం దారుణమంటూ పేర్కొంటున్నారు. తమకు చెప్పకుండా కూల్చేస్తున్నారంటూ.. పెట్రోల్ పోసుకొని ఐదుగురు ఆత్మహత్యాయత్నం చేశారు. అధికారులు వారిని అడ్డుకున్నారు. ఇదిలాఉంటే.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని కత్వా చెరువులో అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నారు హైడ్రా అధికారులు. ఎఫ్‌టియల్ , బఫర్ జోన్లలో భారీగా విల్లాల నిర్మాణం చేపట్టారు. లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌కు చెందిన విల్లాలపై హైడ్రా పంజా విసిరింది. సర్వేనెంబర్ 170/3,4,5లో 140 ఎకరాల్లో కత్వా చెరువు ఉంది. ఇక్కడ 23 విల్లాలను కూల్చేస్తున్నారు. మూడు విల్లాలు బఫర్ జోన్లో ఉండగా.. మిగిలినవి బఫర్ జోన్లో ఉన్నట్లు గుర్తించారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన..

హైడ్రా కూల్చివేతలపై ఆందోళనలు, నిరసనల మధ్య హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. ప్రజలు నివాసం ఉంటున్న గృహాలను కూల్చబోమని ప్రకటించారు. ఎఫ్‌టియల్ , బఫర్‌జోన్‌లో అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని.. కొత్త నిర్మాణాలు మాత్రమే కూలుస్తున్నామంటూ రంగనాథ్ ప్రకటించారు. ఇప్పటికే నిర్మించి నివాసముంటున్న ఇళ్లను కూల్చివేయమంటూ తెలిపారు. ఎఫ్‌టియల్ , బఫర్‌జోన్‌లో స్థలాలు, ఇళ్లు కొనుగోలు చేయొద్దంటూ ప్రజలకు సూచించారు.

## ఆ మూడు బోట్లు వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ కు చెందినవి: టీడీపీ

మొదటి పేజి తరువాయి

బోట్లు నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. ఈ బోట్లు ఒకే రంగును కలిగి ఉండడం, ఒకే సమయంలో గేట్లను ఢీకొట్టడంపై అనుమానాలు ఉన్నాయంటూ సీఎం చంద్రబాబు సహా టీడీపీ నేతలందరూ మొదటి నుంచీ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ ఫిర్యాదు మేరకు దీనిపై విజయవాడ వన్ టౌన్ పీఎస్ లో కేసు కూడా నమోదైంది. ఈ బోట్లు ఎవరివి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు షురూ చేశారు. ఈ నేపథ్యంలో, టీడీపీ తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర అంశాలు వెల్లడించింది. ప్రకాశం బ్యారేజిని కూల్చి విజయవాడను జలసమాధి చేయడానికి జగన్ రెడ్డి పన్నిన భారీ కుట్ర బట్టబయలైందని పేర్కొంది. ఆ బోట్లు... జగన్ నమ్మినబంటు, వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ కి చెందినవని వెల్లడించింది. మూడు బోట్లను ఒకదానికి ఒకటి కట్టేసి, మూడింటిని కలిపి ఒకేసారి ప్రకాశం బ్యారేజి మీదకు వదిలారని ఆరోపించింది. సరిగ్గా... బ్యారేజికి 12 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్న సమయంలోనే ఇలా చేసి బ్యారేజిని కూల్చేయాలని జగన్ క్రిమినల్ ప్లాన్ వేశాడని టీడీపీ తన ట్వీట్ లో వివరించింది. అదృష్టవశాత్తు బ్యారేజికి ఎక్కువ నష్టం జరగలేదని పేర్కొంది. అయితే, పోలీసులు విచారణ మొదలుపెట్టడంతో వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ పారిపోయాడని వెల్లడించింది. దీనిపై విచారణ కొనసాగుతోందని స్పష్టం చేసింది.

## మౌనమే కేసీఆర్ భాష.. గులాబీ పార్టీకి వరమా? శాపమా?

మొదటి పేజి తరువాయి



గులాబీ పార్టీని దెబ్బ తీయనుందా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టే వేళలో అసెంబ్లీకి హాజరైన తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష నేత.. అసెంబ్లీ సమావేశం తర్వాత మీడియా ముందుకు వచ్చి మాట్లాడారు. ఆ సందర్భంగా ఆయన కొన్ని వ్యాఖ్యలు చేశారు. కట్ చేస్తే.. ఇప్పటివరకు మళ్లీ మాట్లాడింది లేదు. ఆ మాటకు వస్తే.. ప్రజల ముందుకు కానీ.. మీడియా ముందుకు కానీ వచ్చింది లేదు. ఇదిలా ఉంటే.. గడిచిన కొన్ని నెలలుగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయి. కానీ.. వేటి మీదా కేసీఆర్ స్పందించింది లేదు. ఆయనేం మాట్లాడతారన్న ఆసక్తి తెలంగాణ ప్రజల్లో వ్యక్తమవుతోంది. అయితే.. ప్రతి దానికి ఒక పరిమితి ఉంటుందన్న విషయాన్ని మర్చిపోకూడదు. అందుకు గులాబీ బాస్ కేసీఆర్ సైతం మినహాయింపు కాదు. ఆయన మౌనంగా ఉండటం వ్యూహంలో భాగం కావొచ్చు. కానీ.. అవసరమైనప్పుడు.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు.. ప్రభుత్వం ఏదైనా అంశాల్లో ఫెయిల్ అయినప్పుడు బయటకు వచ్చి.. ప్రభుత్వాలకు చురుకు తగిలేలా మాట్లాడాల్సిన బాధ్యత గులాబీ బాస్ మీద ఉంటుంది. కానీ.. అవేమీ పట్టించుకోకుండా తాను.. తన ఫామ్ హౌస్ కే పరిమితం కావటాన్ని పలువురు తప్పు పడుతున్నారు. వేల కోట్ల నష్టం గతాన్ని పక్కాన పెడితే.. గడిచిన వారం.. పది రోజులుగా ఖమ్మం.. నల్గొండ జిల్లాల్లో చోటు చేసుకున్న భారీ వర్షాలు, ఆ సందర్భంగా విరుచుకుపడిన వరదల కారణంగా లక్షలాది ప్రజల బతుకులు ఆగమాగం అయ్యాయి. మొదటి రెండు రోజులు సహాయక చర్యల విషయంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్న వాదనను గులాబీ దండు తెర మీదకు తీసుకొచ్చింది. ఒకవేళ.. అదే నిజమని అనుకుంటే.. అలాంటప్పుడు గులాబీ బాస్ తెర మీదకు వచ్చి.. సహాయక చర్యల కోసం తపిస్తున్న ప్రజలను కేసీఆర్ పరామర్శించటం లాంటివి చేసి ఉంటే ఎలా ఉండేది? అన్నది ఇప్పుడు చర్చగా మారింది. ఓవైపు కేసీఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమైతే.. మరోవైపు ఆయన కుమారుడు కమ్ మాజీ మంత్రి కేటీఆర్ అమెరికాలో ఉండిపోవటం.. వరదల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయంపై క్లారిటీ వచ్చిన తర్వాతైనా.. ప్రజల కోసం తన టూర్ ను క్యాన్సిల్ చేసుకొని వచ్చేసి ఉంటే బాగుండేది. కానీ..అలాంటిదేమీ చేయకుండా తన టీంతో అదే పనిగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టటం వల్ల ప్రయోజనం ఉండదన్న విషయాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది అంటున్నారు. అవేమీ పట్టనట్లుగా వ్యవహరించే కేసీఆర్ తీరు తెలంగాణ ప్రజల మనోభావాల్ని తీవ్రంగా గాయపర్చినట్లుగా పలువురు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు.. వారికి ఎలాంటి సాయం అందించాలన్న దానిపై స్పష్టత ఉండాలే తప్పించి.. ఎక్కడో దూరాన ఉండిపోయి.. అక్కడి నుంచి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేయటం ద్వారా కొంత బజ్ క్రియేట్ చేయటం బాగుంది. అదే సమయంలో గ్రౌండ్ లోనూ అంతేలా పనులు చేసేందుకు వీలుగా గులాబీ సైన్యాన్ని పంపి ఉంటే మరింత మైలేజీ ఉండేదంటున్నారు. అందుకు భిన్నంగా ఉండటం కచ్చితంగా డ్యామేజే అన్న మాట బలంగా వినిపిస్తోంది.

## అమరచింత అభివృద్ధికి కృషి చేయాలి: సిపిఐ




అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** అమరచింత లో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, 3 వార్డు కౌన్సిలర్ కే విజయ రాములు కోరారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అమరచింత లో పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ, మండల కమిటీల నాయకులు ఎమ్మెల్యే ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగాసిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు మాట్లాడారు. అమరచింతలో ఏరియా ఆసుపత్రి, ఎస్బిఐ బ్రాంచ్, మండల కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆత్మకూరుకు వచ్చే ప్రతి ఆర్టీసీ బస్సు అమరచింత వరకు నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, 4 వార్డులో మరుగుదొడ్ల నిర్మాణం చేయాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని, ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేసి విద్యా సౌకర్యం కల్పించాలన్నారు. అమరచింత వీధుల్లో 11 కెవి విద్యుత్తు లైన్లు తొలగించాలని, పాత ఇనుప స్తంభాలను తీసేయాలన్నారు. భారీ వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, నాయకులు శ్యాంసుందర్, కుతుబ్, రవీందర్, రఘు, ఎర్రన్న, సౌలు, వినోద్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుల వినతి



అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కే రాజన్న ప్రసాద్ సామేలు మక్తల్ ఎమ్మెల్యే వాకిట్లో శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 40లక్షల 50వేల రూపాయలతో నూతన గదుల నిర్మాణం కోసం మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి నాగరాజ్ గౌడ్ ముఖ్య నాయకులు భూమి పూజ చేయడానికి అమరచింతకు వచ్చిన సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఎమ్మెల్యేలు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలకు ఉన్నటువంటి సమస్యలలో భాగంగా పాఠశాల కాంపౌండ్ వాల్ గేట్ ను మూయించడం, ఉపాధ్యాయుల కొరత వంటివి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. అదేవిధంగా త్వరలో పాఠశాలలో ఉదయం సాయంత్రం నడవడానికి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయిస్తానని అన్నారు. అనంతరం సీపీఐ, సీపీఐ(ఎంఎల్) గ్రామ ప్రజల కోరిక మెరకు ఆత్మకూరు నుండి అమరచింత వరకు బస్ విషయంలో, ఇప్పటికే ఒక బస్ అమరచింత మీదుగా నర్వ రూట్ లో తిరుగుతుందని గుర్తు చేశారు. మరి కొన్ని రోజుల్లో వీలైనన్ని బస్ లు కూడా ఏర్పాటు చేయిస్తానని అన్నారు. అమరచింత మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చెయ్యడం కొరకు, ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు.

## ప్రొద్దుటూరులో శ్రీ గణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న 48వ వార్షిక శ్రీ గణపతి మహోత్సవములు



వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో శ్రీ అగస్తేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ గణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో 48వ వార్షికోత్సవ గణపతి మహోత్సవములు వైభవంగా జరుగుతున్నాయి. 48 వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ చతుర్ముఖ శ్వేతవర్ణ గణపతిని ఉంచారు ,అధ్యక్షులు అయినటువంటి మల్లికార్జున రావు గారు మాట్లాడుతూ 48 వ వార్షికోత్సవ సందర్భంగా ప్రతిరోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు, ప్రతిరోజు స్వామి వారికి అభిషేకములు నిర్వహిస్తున్నామన్నారు, ఈ మహోత్సవములలో అధ్యక్షులు అయినటువంటి మల్లికార్జున రావు, ఉపాధ్యక్షులు కొప్పర్తి చంద్రశేఖర్ లింగయ్య, కార్యదర్శి నరసింహారెడ్డి, కోశాధికారి తెల్లాకుల వీర సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి దొంతు ఓబులేసు, గూడూరు వెంకటేశ్వర్లు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## పచ్చదనం,పరిశుభ్రతలో పాల్గొన్న స్వచ్ఛంద సేవా సంస్థ

### మైదానంలో మొక్కలు నాటి,ప్లాస్టిక్ కవర్స్ తొలగించిన సేవా సంస్థ సభ్యులు



రామడుగు, **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఎస్సీ కొత్త కాలనీ లో గల అంబేద్కర్ భవనం వద్ద గల మైదానంలో సేవా సంస్థ సభ్యులందరూ కలిసి సుమారు 200 మొక్కలు నాటారు.అనంతరం స్వచ్ఛభారత్ లో భాగంగా మైదానంలో ఉన్న ప్లాస్టిక్ కవర్స్ ను తొలగించారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వచ్ఛంద సేవా సంస్థ యాజమాన్యం వారు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వస్తుందని, అందువలన ప్లాస్టిక్ ను నిర్మూలించి దీనికి బదులుగా పేపర్ బ్యాగులు మరియు మైక్రో ప్లాస్టిక్ ను వాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దాసరి కనకయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి రవి శాస్త్రి,ఉపాధ్యక్షులు మేక సాయికుమార్, ముఖ్య సలహాదారులు ముదిగంటి మధు సార్, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆరెల్లి రాజశేఖర్, సిపెల్లి వెంకటేష్, రేణికుంట సతీష్,దాసరి ప్రణయ్, దీకొండ మధు, మడిపెల్లి కార్తిక్, కొత్తూరి అశోక్, దాసరి రమేష్, లింగంపల్లి రవి,దాసరి ప్రశాంత్,దాసరి రాజు,దాసరి అనిల్, దాసరి మనోజ్, సిపెల్లి పోచయ్య, జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి, మండలంలోని గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా జీలుగుమిల్లి మరియు తాటియకులాగూడెం గణేష్ యూత్ ఆహ్వానం మేరకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మరియు జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు... కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ కూడా సంతోషాలతో ఉండాలని గణపతి నవరాత్రులు సందర్భంగా ప్రతి ఒక్కరు ఆ గణనాథుని పూజించుకొని సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన అన్నారు. రాష్ట్రంలోని వరదల సమయంలో ఎంతోమంది తమవంతుగా వరద బాధితులకు కుటమి ప్రభుత్వం తరఫున ఎన్నో సహాయ సహకారాలు అందించామని ఆయన అన్నారు, సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు కూడా మట్టి వినాయకుడిని పూజించుకోవాలని ఆయన అన్నారు ప్లాస్టిక్ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన అన్నారు, ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు.పోలవరం నియోజకవర్గం ప్రజానీకానికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

## గణపతి యువజన సేవా సంఘం ఆటో యూనియన్ విగ్రహం ఏర్పాటు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





కొయ్యలగూడెం **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా గణపతి యువజన సేవా సంఘం,మేకల తేజ థియేటర్ గణపతి మరియు ఆటో యూనియన్ వారు ఏర్పాటు చేసినటువంటి విగ్రహ ఆహ్వానం మేరకు నేడు పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు హాజరవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గం లో ఉన్న జనసేన వీర మహిళలు టిడిపి బిజెపి నాయకులు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో పంట పైరులతో పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు... యూనియన్ నాయకులు పాల్గొన్నారు

## ఎస్సై చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



కొయ్యలగూడెం **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :**ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించినటువంటి చంద్రశేఖర్ ని మండల అధ్యక్షులు తోట రవి టౌన్ అధ్యక్షులు మాదేపల్లి శ్రీను మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం లా అండ్ ఆర్డర్ సమస్యలు పరిష్కరించే విధంగా గంజాయి మత్తు పదార్థాలపై దృష్టి పెట్టాలని గణపతి నవరాత్రుల సందర్భంగా శాంతిభద్రత లకు విఘాతం కలగకుండా చూడాలని కోరడం జరిగింది

## వరద పీడిత పంచాయతీలకు 4 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ



వేలేరుపాడు **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఇటీవల కాలంలో వచ్చిన వరదలకు తన సొంత నిధులు 4 కోట్ల రూపాయలు కేటాయించిన విషయం తెలిసిందే.అందులో భాగంగా మన వేలేరుపాడు మండలానికి చెందిన ఏడు పంచాయితీ లు ఐన "1.కోయిద 2. కటుకురు 3.నర్లవరం 4.తిరుమలాలపురం 5. తాటుకూరు గోమ్ము 6. రేపకగోమ్ము 7. రుద్రం కోట". పంచాయితీలకు లక్ష రూపాయల చొప్పున 7 లక్షల రూపాయలు ప్రకటించడం జరిగింది.కావున స్థానిక పంచాయితీ సర్పంచులు సోమవారం )కొయ్యలగూడెంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఫంక్షన హాలులో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా 10 గంటలకు చెక్కులు అందజేయడం జరుగుతుంది.కావున ఆయా పంచాయితీల సర్పంచులు అక్కడికి విధిగా చేరుకోగాలరు.

## సింగ్ నగర్ లో వరద బాధితులకు సహాయం చేసిన కాకతీయ - అపోలో విద్యాసంస్థలు.



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** కాకతీయ - అపోలో విద్యాసంస్థల వారు ముంపు ప్రాంతమైన సింగ్ నగర్ లో ఇంటిటింటికీ వెళ్లి వరద బాధితులకు రెండవసారి బియ్యం, వాటర్ బాటిల్స్,చట్నీ, పప్పు,పంచదార వంటి నిత్యావసర వస్తువులను ఇవ్వటం జరిగింది. దీనికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపా ధ్యాయినీ, ఉపాధ్యాయులకు, మిత్రులకు, స్కూల్ డైరెక్టర్ కాపా కార్తికేయ అభినందనలు తెలియ చేశారు. విజయవాడ లో ఈ డిస్ట్రిబ్యూషన్ లో సహకరించిన సిపిఎమ్ నాయకులు బాబురావు, డివి కృష్ణ, గోపాల్, గోపీ నాయక్ వారి టీమ్ కు కాపా రవీంద్ర నాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు.రెండు రోజులుగా పంపిణీ లో సహకరించిన అపోలో ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ బి ఆర్ ఎస్ లో అందరు నాయకులే కానీ బస్ డిపో రెవిన్యూ డివిజన్ గురించి మాట్లాడేనాయకులుఒక్కరైనా ఉన్నారా

### డా జాడి.రామరాజు నేత



ఏటూరునాగారం **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** సెప్టెంబర్ 9 సోమవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ మండల కేంద్రలో ఏటూరునాగారం తడ్వాయి మంగపేట కన్నాయిగూడెం లో బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ లలో అందరు నాయకులమని తిరిగే వారు ఉన్నారు కానీ ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి గురించి వాళ్ళ నాయకుల దగ్గర ఏజెన్సీ ప్రాంత మాట్లాడే నాయకులు లేకపోవడం వలనే ఏటూరునాగారం అభివృద్ధి కాలేక పొయ్యింది కానీ కాంగ్రెస్ తెరాస నాయకులను పొగిడినవారి కుటుంబాలు బాగుపడ్డాయాని అన్నారు 1985 నుండి తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు వాళ్ళ రాజకీయ అవసరాల కోసం ఎమ్మెల్యే ఎలక్షన్ వచ్చినప్పుడు కానీ స్థానిక ఎన్నికలు వచ్చినప్పుడు ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి ఆదివాసీ దళిత బహుజన వర్గాల రహనాసౌకర్యం లేకపోవడం వలన మాత్రమే అభివృద్ధికి దూరంగాయ్యారని మా పార్టీల అభ్యర్థులు గెలిస్తే ఏటూరునాగారం బస్ డిపో చేస్తామని అభివృద్ధి చేస్తామని ప్రతి ఎలక్షన్ చెప్పుకుంటూ వస్తున్న కాంగ్రెస్ నాటి తెలుగుదేశం నేటి బి ఆర్ ఎస్ పార్టీలో ఉన్న నాయకులే చెప్పండి మీరు నిర్మించిన బస్ డిపో ఎక్కడ ఉన్నది ఐలపురం కాంతానపల్లి రోడ్లు ఎక్కడ కొండాయి చల్పక ఎలిశెట్టి పల్లి బ్రిడ్జి లు ఎక్కడ ఉన్నాయో చూపించే దమ్ము కాంగ్రెస్ తెరాస నాయకులకు ఉంటే చర్చ కు రావాలని అన్నారు నాటి నుండి నేటి వరకు పార్టీలు అధికారం లోకి వస్తున్నాయి పోతున్నాయి కానీ ఏజెన్సీ ప్రాంతల వానర్లను దొసుకొని పొయ్యే నాయకులు ఉన్నారు తప్ప మన ప్రాంత అభివృద్ధి గురించి పట్టించుకునే కాంగ్రెస్ తెరాస నాయకులు లేరు అనేది ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు తెలుసుకొని ఇప్పటికైనా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేసే ఏకైక పార్టీ బీజేపీ కాబట్టే ఒక్క అవకాశం ఇవ్వండి అభివృధి చేసి చూపెడతామణి బీజేపీ దళిత మోర్చా అధికార ప్రతినిధి కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత అన్నారు

## యూనియన్ రేట్లు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవు

### ఫోటో వీడియో గ్రఫీ అధ్యక్షులు రాజిరెడ్డి



రామడుగు, **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** రామడుగు మండల కేంద్రంలో మండల ఫోటో వీడియోగ్రఫీ ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల ఫోటో వీడియోగ్రఫీ అధ్యక్షులైన ఊపు రాజిరెడ్డి మాట్లాడుతూ రామడుగు మండలంలో గత కొద్ది సంవత్సరాల నుండి సంఘంలో ఉన్న సభ్యులు యూనియన్ రేట్లకు కట్టుబడి జీవనం కొనసాగిస్తున్నారని గత కొద్ది నెలల నుండి సంఘంలో లేని కొందరు యూనియన్ రేట్లు అతిక్రమించి మా పొట్ట కొడుతున్నారని అన్నారు. గతంలో కూడా అట్టి వారినీ హెచ్చరించామని అయినా కూడా తీరు మార్చుకోకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి విషయంపై జిల్లా ఫోటో వీడియోగ్రఫీ యూనియన్ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు సిపిఎం నాయకుల వినతి



అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** అమరచింత మండలంలోని పామ్ రెడ్డి పల్లి గ్రామ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. సమస్యలపై స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కార్యదర్శి డి మోహన్ మాట్లాడుతూ గ్రామంలో స్కూల్లో ఉన్న మంచినీటి వాటర్ ట్యాంక్ డ్యామేజీ కావడం జరిగింది. కావున నూతన వాటర్ ట్యాంక్ ను నిర్మించి ప్రజలకు మంచినీరు అందించాలని అదేవిధంగా గ్రామంలో వీధిలైట్లు బస్టాండ్ లో ఐమాక్స్ లైట్లు గ్రామంలో అకాల వర్షం వలన ఇండ్లు పడిపోయిన ప్రజలని ఆదుకోవాలని అలాగే వరదలు వల్ల మునిగిపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని గ్రామంలో యువకులకు క్రీడల కోసం ఆటస్థలం కేటాయించాలని పలు సమస్యలపై ఎమ్మెల్యే గారికి విన్నవించడం జరిగింది వెంటనే ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు రాజు శంకర్ వెంకటేష్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం డీఎస్పీ వెంకటేశ్వర్



**సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని వనపర్తి జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్ అన్నారు. ఆదివారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత మండలం ధర్మపురం గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను ఆత్మకూరు సిఐ, టి. శివకుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఉండటంవల్ల నేరాలు జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని అన్నారు. గ్రామంలోకి నేరం చేసేందుకు లేదా దొంగతనం చేసేందుకు ఎటు వైపు నుంచి అపరిచిత వ్యక్తులు వచ్చినా సీసీ కెమెరాలలో రికార్డు అవుతుందని ఆయన అన్నారు. దొంగతనం జరిగిన సీసీ కెమెరాలో రికార్డు అయిన దృశ్యాలను బట్టి దొంగలను ఇట్టే పట్టేయచ్చని ఆయన అన్నారు. స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకున్న గ్రామ ప్రజలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ గ్రామ పెద్దలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈత చెట్టు నుండి పడి గీత కార్మికుడికి గాయాలు



చొప్పదండి, సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : చొప్పదండి పట్టణానికి చెందిన పూదరి లక్ష్మయ్య (50) ఈత చెట్టు నుండి పడి తీవ్ర గాయాలయ్యారు.గీతా కార్మిక వృత్తి చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న పూదరి లక్ష్మయ్య ఆదివారం రోజువారి మాదిరిగానే కళ్ళు తీయడానికి ఈత చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారీ కింద పడిపోవడం జరిగింది.గమనించిన స్థానికులు లక్ష్మయ్యను వెంటనే కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.గాయ పడిన లక్ష్మయ్య తో పాటుగా పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమండ్ల గంగయ్య, గౌడ సోదరులు ఉన్నారు.

## జూనియర్ కళాశాలను ప్రారంభించాలని ఎంపీ, ఎమ్మెల్యేకు వినతి



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : అమరచింతలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభించాలని ఏబీవీపీ నాయకులు ఆదివారం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి లకు వినతి పత్రం అందించారు.అమరచింత మండలంలో 14 గ్రామాల నుంచి



విద్యార్థులు పదో తరగతి చదువుకున్నారు తర్వాత ఇక్కడ ఇంటర్ కళాశాల లేనందున చాలామంది విద్యార్థులకు మహబూబ్ నగర్ కు లేదా వనపర్తి,హైదరాబాదుకు సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది.పై చదువులకు దూర ప్రాంతాలకు వెళ్లలేక చదువును మధ్యలోనే మానేస్తున్నారు. పై చదువులకు ఇబ్బందిగా మారడం వల్ల 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు వ్యవసాయ కూలీలుగా మరియు కులవృత్తి చేసుకొని పని చేసుకోవాల్సి వస్తుంది. అమరచింత మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించవలసిందిగా కోరుతున్నాం ఇక్కడి విద్యార్థులను పై చదువులకు దూరం చేయవద్దని కోరుకుంటున్నాం. అమరచింత మండలంలోని విద్యార్థులను ఇక్కడ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఇక్కడ ఇంటర్ కళాశాల ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయికుమార్ మరియు అమరచింత టౌన్ సెక్రటరీ రాజేష్ అఖిల్ అరవింద్ ఉదయ్ గౌడ్ అభి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసం నందు ఇటీవల ప్యారిస్ జరిగిన పారాలింపిక్స్ మహిళల 400 మీటర్ల టి20 విభాగంలో కాంస్య పతకం సాధించిన విజేత జీవంజి దీప్తి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక కోటి రూపాయలు మరియు గ్రూప్ 2 ఉద్యోగం వరంగల్ లో 500 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు జీవాంజి దీప్తి కి కాంస్యం పతకం రావటం కోసం కృషి చేసిన కోచ్ ద్రోణాచార్య ఎన్ రమేష్ కి 10 లక్షల రూపాయల నగదు బహుమతి ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి అలాగే మొన్న అసెంబ్లీలో క్రీడల గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కి నా నియోజకవర్గంలో పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం మరియు ఆర్థికంగా తోడ్పడాలని తెలియజేయడంతో నేడు కాంస్య పతకం సాధించడంతో కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మన ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి క్రీడలకు ఇంత పెద్ద అవకాశం కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తూ ముందుకు వెళుతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి వర్ధన్నపేట నియోజకవర్గం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మార్నేని వెంకటేశ్వరరావు, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముదురు కోళ్ల రమేష్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ కు రూ.50లక్షలు.

### ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50లక్షల చెక్కు అందిస్తున్న ఏపి రాష్ట్ర నీటి సరఫరా విభాగం కాంట్రాక్టర్ల సంఘ సభ్యులు.






మొగల్తూరు, సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : విజయవాడ వరద బాదితుల కు సహాయనిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి స్టేట్ వాటర్ సప్లయ్ కాంట్రాక్టర్ల సంఘం రూ.50లక్షలు అందించింది. ఆదివారం సంఘ సభ్యులు ముఖ్యమంత్రి చం ద్రబాబు ఈమొత్తాన్ని అందించినట్టు ఆసంఘ సభ్యుడు స్థానిక కాంట్రాక్టర్ లోకం నాని విలేకరులకు తెలిపారు.

## వర్షం సైతం లెక్కచేయకుండా ప్రజల కు కష్టం వస్తే నేను వున్న అంటున్న అనగాని శివప్రసాద్‌లి .

### -ఒక పక్క కృష్ణనది వరద ప్రవాహం ఒక పక్క వర్షాలు.

### -24గంటలు రైతులకు అందుబాటులో శివప్రసాద్

రేపల్లె సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు వారి సోదరుడు అనగాని శివప్రసాద్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు వహిస్తున్నారు ఆదివారం నియోజకవర్గంలోని ఉదయం 8:30 కి ఇంటి దగ్గర నుంచి బయలుదేరి నిజాంపట్నం మండలం యేమినేనివారిపాలెం లో పార్టీ నాయకుడు చనిపోతే దండ చేసి మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం చేచారు అనంతరం పెనుమూడి లో వినాయకుని నిమర్జనానికి వచ్చే వారికి ఇబ్బంది పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోమని పోలీస్ సిబ్బంది కి తెలియచేచారు తదుపరి పల్లెపాలెం లో వరద బాధితులకు దుప్పట్లు పంపిణి చేచారు గూడపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ఫోన్ చేసి గూడవల్లినుండి పాంచాలవరం వెళ్లే దారిలో గండి పడింది రండి అంటే అక్కడికి వెళ్లి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి అధికారులకు ఫోన్ చేసి రైతులకు అందుబాటులో ఉండమని చెప్పిరు నడుంపల్లి వెళ్లి రైతుల తో మాట్లాడి దిండి పంచాయతి పాలరేవు దగ్గరకు వెళ్లి నీటి ప్రవాహం మరియు లాకులను పరిశీలించినఅనంతరం అక్కడ నుండి పెనుమూడి కృష్ణా నదికి వరద ఉధృతి పెరుగుతున్న కారణంగా పల్లెపాలెం ప్రజలకు పునరావసు కేంద్రంలో నే ఉండాలని ఆయన సూచించారు కృష్ణా నదికి ప్రస్తుతం ఐదు లక్షల క్యూసెక్కుల నీరు వస్తుందని ఉన్నతాధికారుల సూచనల మేరకు తొమ్మిది లక్షల క్యూసెక్కుల దాకా వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు లంక గ్రామ ప్రజలు దిగువనం ఉన్న ప్రజలు అధికారులు సూచనల మేరకు పునరావసు కేంద్రాలకు వెళ్లాలని ఆయన కోరారు వీరి వెంట టిడిపిది కార్యనిర్వాహక కార్యదర్శి పంతాన్ని మురళీధర్ రావు మాజీ కౌన్సిలర్ ప్రాంతాన్ని సాయికుమార్ టిడిపి నాయకులు తాత ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

## వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ఆదుకుంటాంతాసిల్దార్ శ్రీనివాసరావు



రేపల్లె సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందని తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు అన్నారు ఆదివారం మండలంలోని పెనుమూడి గ్రామంలో కరకట్ట దిగునమున్న పల్లెపాలెం ప్రజలను పునరావసు కేంద్రాల్లో చేర్పించి వారికి అన్ని రకాల సదుపాయాలను అందజేస్తున్నామన్నారు ప్రభుత్వం తరఫున బియ్యం నిత్యవసర వస్తువులు అందిస్తున్నామన్నారు కృష్ణానదికి తొమ్మిది లక్షల క్యూసెక్కుల వరకు వరద వచ్చే ప్రమాదం ఉన్నందున నీటిలో ఉన్న గృహాల వద్దకు ఎవరు వెళ్ళవద్దు అన్నారు మొన్న వచ్చిన వరకే పాములు ఇళ్లల్లోకి చేరి ఉంటాయని నీరు తగ్గిన తర్వాత ఇళ్లను శుభ్రం చేసుకుని అప్పుడు వెళ్లాలని సూచించారు మొండితనంగా ఎవరు వ్యవహరించవద్దన్నారు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరు అదే రికార్డు వద్దన్నారు అనారోగ్యం పాలవకుండా చూసుకోవాలన్న పునరావసుకేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని దానిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు మీరు వెంట ఆర్ఐ రాంబాబు రెవిన్యూ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## ఆగిన బైకును ఢీకొన్న కారు, వ్యక్తికి గాయాలు



వేటపాలెం, సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : మండలంలోని ఎన్ హెచ్ 216 హైవే కొత్త రెడ్డిపాలెం జంక్షన్ వద్ద రోడ్డు పక్కన నిలిచి ఉన్న ద్విచక్ర వాహనచోదకుడిని కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి వెళ్లి అంబులెన్స్ పిలిపించి గాయాల పాలైన వాహనచోదకుడిని వెంటనే చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 4626 కారు అదుపుతప్పి బైక్ పై నిలుచున్న మోటుపల్లి పంచాయతీకి చెందిన ఎం అజయ్ కుమార్ ను గుద్ధి రోడ్డుపక్క గుంటలో నిలిచిందన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ఆదుకుంటాం తాసిల్దార్ శ్రీనివాసరావు



రేపల్లె సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందని తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు అన్నారు ఆదివారం మండలంలోని పెనుమూడి గ్రామంలో కరకట్ట దిగునమున్న పల్లెపాలెం ప్రజలను పునరావసు కేంద్రాల్లో చేర్పించి వారికి అన్ని రకాల సదుపాయాలను అందజేస్తున్నామన్నారు ప్రభుత్వం తరఫున బియ్యం నిత్యవసర వస్తువులు అందిస్తున్నామన్నారు కృష్ణానదికి తొమ్మిది లక్షల క్యూసెక్కుల వరకు వరద వచ్చే ప్రమాదం ఉన్నందున నీటిలో ఉన్న గృహాల వద్దకు ఎవరు వెళ్ళవద్దు అన్నారు మొన్న వచ్చిన వరకే పాములు ఇళ్లల్లోకి చేరి ఉంటాయని నీరు తగ్గిన తర్వాత ఇళ్లను శుభ్రం చేసుకుని అప్పుడు వెళ్లాలని సూచించారు మొండితనంగా ఎవరు వ్యవహరించవద్దన్నారు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరు అదే రికార్డు వద్దన్నారు అనారోగ్యం పాలవకుండా చూసుకోవాలన్న పునరావసుకేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని దానిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు మీరు వెంట ఆర్ఐ రాంబాబు రెవిన్యూ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రారంభించిన ఎంపీ ఎమ్మెల్యే

### -మస్తీపూర్ లో కోటి 10 లక్షల 93వేల వ్యయంతో పాఠశాల నిర్మాణం

### -ముఖ్య అతిథిగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి హాజరు

### -ఐజి రమేష్ రెడ్డిని అభినందించిన ఎంపీ ఎమ్మెల్యే



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : వనపర్తి జిల్లా అమరచింత మండలం మస్తీపురం గ్రామంలో సర్వశిక్షా అభియాన్,ఎంపీ ల్యాడ్స్, ఎం ఓ ఎం బి, ఎన్ఆర్ఇజిఎస్ నిధుల కింద మంజూరైన కోటి పది లక్షల 93 ల రూపాయలు నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పాలమూరు ఎంపీ డీకే అరుణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ ఎమ్మెల్యే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన మస్తిపురం లో ఉన్నత చదువులు చదివి ఐజి గా ఎదిగి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రమేష్ రెడ్డి అభినంద నీయుడని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గ్రామంలో నిర్మించిన ఈ పాఠశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తానని డీకే అరుణ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తన నిధుల నుండి విద్య కోసం 30% ఖర్చు చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గ్రామాలలో తాగునీరు సాగునీరు మౌలిక వసతులు అలాగే డ్రైనేజీల వ్యవస్థ కోసం మొదటి ప్రాధాన్యం ఇస్తానని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కావాల్సిన మౌలిక వసతులన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ అందిస్తానని చిన్నారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జడ్చర్ల ఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి పర్ణిక రెడ్డి ఐజి రమేష్ రెడ్డి రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి కాంగ్రె జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబా?న్ ఉమ్మడి మండలాల అధ్యక్షులు కే జీ మహేందర్ రెడ్డి, పరమేష్, పట్టణ అధ్యక్షులు అరుణకుమార్, నల్లగొండ శ్రీనివాసులు , మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజ్ యాదవ్ జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఎస్పీ రావుల గిరిధర్ ఎంఈఓ భాస్కర్ సింగ్ పాఠశాల హెచ్ఎం వెంకటన్న పాఠశాల చైర్ పర్సన్ గాయత్రి కవితా రెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యన్న, మునెప్ప తో పాటు పలువురు పాల్గొన్నారు.ద

## వరద ప్రమాదం ముంచుకొస్తుందని, లంక గ్రామాలలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి విజ్ఞప్తి చేశారు.



రేపల్లె సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : కొల్లూరు మండలంలోని ఆవుల వారి పాలెం, సుగుణలంక, నక్క పాయ, ఈపురుపాలెం, పెసర్లంక గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. వరద నుంచి లంక గ్రామాలు తేరుకోకముందే మరోసారి వరద వస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే రెండో హెచ్చరిక జారీ అయ్యిందని గ్రామాల ప్రజలకు తెలిపారు యుద్ధప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు రావాలని కోరారు. ఎలాంటి ప్రాణహాని జరగకుండా అందరూ సహకరించాలన్నారు. వినాయక చవితి నిమజ్జనం కొరకు లంక గ్రామాలలోని ప్రజలు నీళ్లలోకి ఎవరూ వెళ్లరాదన్నారు. మీ సామానులు భద్రంగా చేసుకోవాలని సూచించారు. అలాగే పశువులను ఎత్తైన ప్రాంతాలలో భద్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.



ఆ ప్రాంతంలో వాగులు, చప్టా, రహదారులను పరిశీలించారు. వరద విపత్తులో ప్రాణాలకు నష్టం వాటిల్లరాదని, అందరూ సహకరించాలన్నారు.రోటరీ క్లబ్ సహకారం గొప్పదని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రతినిధులు అందిస్తున్న సహాయక చర్యలను కలెక్టర్ అభినందించారు. ఈపురులంక గ్రామాలలోని 1,690 మందికి బియ్యం, కందిపప్పు, గోధుమ రవ్వ, బొంబాయి రవ్వ, నూనె, కారం, పసుపు, బంగాళదుంప, ఉల్లిపాయలు, బిస్కెట్లు, తదితరమైన 16 వస్తువులు అందించడం గొప్ప సహాయం అన్నారు. పిడుగురాళ్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 110 క్లబ్బులు కలిసి 20 లక్షలు విలువైన నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకార్ జైన్, రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, రోటరీ క్లబ్ ప్రతినిధులు,పాల్గొన్నారు.

## నార్పల ఉయ్యాలకుంట పోవు దారిలో గుంతల మయంలో మట్టి తోలి సదరు,నిర్మించిన దాత ఆకుల బాబు

### అలియాస్ ఆకుల విజయ కుమార్, (బాబు)



నార్పల, సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట చైతన్య కాలనీ బేల్దార కాలనీ సిపిఎం కాలనీ జంగాల కాలనీలకు వెళ్ళు దారి అధ్వానంగా ఉందని తెలుసుకొని తన పెద్ద మనసుతో అర్థం చేసుకొనితన సొంత నిధులతో మట్టిని తోలిస్తున్న నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయకుమార్ (బాబు) గారికి ఆయా కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు

## వివిధ కుటుంబాలను పరామర్శించిన యువనేత శ్రీ ధనసరి సూర్య

మంగపేట సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : ఈరోజు మంగపేట మండల లోని పాలయిగూడెం గ్రామానికి చెందిన చుక్కల రమణమ్మ గారు అనారోగ్యం తో మృతి చెందాగా వారి కుటుంబానికి అండగా నిలిచి .... వారి దశ దిన కర్మకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయంగా చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువ నాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య .. అదేవిధంగా రాజుపేట గ్రామానికి చెందిన మండల సీనియర్ నాయకులు బోనుగు హనుమంతరావు గారి అన్న గారు మాజీ సర్పంచ్ బోనుగు సాయన్న ఇటీవల అనారోగ్యం తో వరంగల్ లోని హాస్పిటల్ లో చికిత్స పొందుతు మృతి చెందగా వారి నివాసం వద్దకు వెళ్లి అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు .... అదేవిధంగా మండలం లోని నిమ్మగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ( చింతగుంట ) గ్రామానికి చెందిన కొమురం జగన్ నర్సంపేట సి ఐ గాన్మెన్ గుండెపోటుతో మరణించగా మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతునికి నివాళి అర్పించారు అదే గ్రామనికి చెందిన బండ్ల ముత్యపు రావు దశదినం కర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమం లో.. మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కటబోయిన నర్సింహారావ్, బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ రాజారత్నం, బీసీ సెల్ ఉపాధ్యక్షులు వీర్ల జయకృష్ణ, గ్రామ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య , కొత్త రాంబాబు,

సీనియర్ నాయకులు...

ఎర్రంగారి సురేష్, చందర్లపాటి శ్రీను, తుమ్మల ముఖర్జీ, కాకర్ల శ్రీను,చదలవడా శ్రీను, ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, కిరణ్,కర్రీ ప్రేమ్ కుమార్,మీరాజ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు....

## కలువ పువ్వుల కోసం వెళ్లి అనంత లోకాలకు



రేపల్లె సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రేపల్లె పట్టణంలో కొలువ పూలను విక్రయించి నాలుగు రూపాయలు సంపాదించుకోవచ్చునే తలంపుతో నగరం మండలం చిలకా వారి పాలెం వద్ద ఉన్న కాలువలో దిగి కల్వ పువ్వులు కోసుకునుతుండగా ప్రమాదవశాత్తు కాలువలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే స్థానిక 26 వార్డుకు చెందిన కొలుసు సుబ్బారావు చిలకల వారి పాలెం గ్రామంలో కాలువలో కలువు పూలు కోస్తుండగా గీత మునిగిరాడక మృతి విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీకి తరలించారు వివరాలు తెలియాల్సి ఉంది పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



రేపల్లె సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : వినాయక చవితిని పురస్కరించుకుని శనివారం పట్టణ మరియు గ్రామాల్లో వినాయక ప్రతిమలను పందేళ్ళలో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక చవితి విశిష్టతను ప్రధాన అర్చకులు భక్తులకు తెలియజేశారు ప్రజలు వినాయక స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలను సేకరించారు పలు పందులలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ తన తమ్ముని ఆదేశాల మేరకు పలు పందిళ్లలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నగదును అందజేశారు అలాగే నియోజకవర్గంలోని నిజాంపట్నంలో మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సోదరుడు మోపిదేవి హరినాథ్ బాబు గ్రామంలో ఏర్పాటుచేసిన పందిళ్లకు వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఖర్చుల నిమిత్తం కొంత నగదును ఆయా పందిళ్లకు అందజేశారు ఆదివారం స్థానిక కార్లు స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని కమిటీ సభ్యులు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు రాజమండ్రి నుండి కళాకారులను పిలిపించి డప్పు వాద్యాలు మేళతాళాలతో వినాయక ప్రతిమను మండలంలోని పెనుమూడి కృష్ణానది లో నిమజ్జనం చేసేందుకు తీసుకువెళ్లారు

# 2,32,000 గృహాల్లో నష్టం అంచనా వేసేందుకు 1,700 ఎన్యూమరేషన్ బృందాలు.



-వాణిజ్యవ్యాపార సంస్థలకు జరిగిన నష్టాన్ని కూడా అంచనా వేస్తాం

-నష్టం వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తాం

-ఎలాంటి లోటుపాట్లు లేకుండా వాస్తవ అంచనా వేసేలా చర్యలు

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద ముంపు కారణంగా గృహాలు, వ్యాపార సంస్థలకు జరిగిన ఆస్తి నష్టాలను అంచనా వేసేందుకు 1700 బృందాలను ఏర్పాటుచేసి ప్రత్యేక యాప్ ద్వారా వివరాలను నమోదుచేసేందుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. వరద ముంపు నష్టాలను నమోదు చేసేందుకు ఏర్పాటుచేసిన బృంద సభ్యులకు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, భూపరిపాలన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) ఆర్‌పీ సిసోడియా నేతృత్వంలో స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కలెక్టర్ సృజన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ భారీ వర్షాలు, వరద ముంపు కారణంగా నష్టపోయిన ప్రతిఒక్కరికీ న్యాయం చేసేందుకు తక్షణమే ఎన్యూమరేషన్ చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. ఆయన ఆదేశాల మేరకు గృహాలు, వ్యాపార సంస్థలకు జరిగిన నష్టాలను నమోదుచేసేందుకు రెవెన్యూ శాఖ, సచివాలయాలకు చెందిన సిబ్బందితో 1,700 బృందాలను ఏర్పాటుచేసి, మూడు రోజుల్లో ప్రత్యేక యాప్‌ద్వారా నష్టాలను నమోదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ముంపు ప్రాంతాల్లో ఇప్పటివరకు పూర్తిస్థాయిలో సహాయకచర్యలు ఆహారం, తాగునీరు, పాలు, బిస్కట్లు, పండ్లు వంటివి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముంపు నుంచి బయటపడిన ప్రతి ఇంటినీ, వ్యాపార సంస్థనూ బృంద సభ్యులు క్షేత్రస్థాయిలో సందర్శించి నష్టాలను నమోదు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి బృందసభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తం 170 సచివాలయాల పరిధిలో 2,32,000 గృహాలతో పాటు ఆయా ప్రాంతాల్లో వాణిజ్య వ్యాపార సంస్థలకు జరిగిన నష్టాలను అంచనా వేయనున్నట్లు తెలిపారు. ఒక్కో ఎన్యూమరేషన్ బృందానికి డిప్యూటీ తహశీల్దార్. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నేతృత్వం వహిస్తారని.. బృందంలో వార్డు సెక్రటరీ, వాలంటీర్, పోలీస్ ఉంటారని వివరించారు. నష్టాల అంచనా ప్రక్రియను ప్రతి వార్డుకు ఒక ఐఏఎస్ అధికారి, ఒక జిల్లా అధికారి పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. వాస్తవ పరిస్థితులను అంచనా వేసి ప్రతిఒక్క బాధితునికి న్యాయం జరిగేలా నివేదికను సమర్పించాలని బృంద సభ్యులను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో నష్టం అంచనా వేసిన గృహాలను కొన్ని గృహాలను ర్యాండమ్ చెక్ చేసేలా చర్యలు తీసుకున్నామని.. ఎక్కడా ఎలాంటి అవకతవకలకు లోటుపాట్లకు తావులేకుండా వాస్తవ పరిస్థితులకు అద్దంపట్టేలా అంచనా నివేదికలను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం ముంపు నుంచి బయటపడిన ప్రాంతాల్లో ముందుగా నష్టాలను అంచనా వేయడం జరుగుతుందన్నారు. ముంపు నీరు తగ్గిన వెంటనే ఆయా గృహాలు, వ్యాపార సంస్థల్లో నష్టాలను అంచనావేసి రానున్న మూడునాలుగు రోజుల్లో ప్రతి ఇంటికీ, వ్యాపారవాణిజ్య సంస్థకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందన్నారు.



### ఎన్యూమరేషన్ బృందాలకు బాధితులు అందుబాటులో ఉండాలి:

వరద ముంపు కారణంగా జరిగిన నష్టాలను అంచనా వేసేందుకు గృహాలను సందర్శించే ఎన్యూమరేషన్ బృందాలకు సహకరించేలా ఆయా గృహాలు, వ్యాపార వాణిజ్య సంస్థలకు చెందిన యజమానులు అందుబాటులో ఉండి, వారికి జరిగిన నష్టాలను వివరించి నమోదు చేసేందుకు సహకరించాలన్నారు. ముంపు కారణంగా కొందరు వారి ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లడం జరిగిందని.. ముంపు నుంచి బయటపడిన నేపథ్యంలో ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు తిరిగి వారి గృహాలకు చేరుకొని గృహాలను శుభ్రపరచుకోవడంతో పాటు నష్టానికి సంబంధించిన వివరాలను బృంద సభ్యులకు వివరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎన్యూమరేషన్ బృందం ఇంటిని సందర్శించిన సమయంలో ఏదైనా కారణంగా వివరాలు ఇంట్లో లేనందున వివరాలను అందించలేకపోతే వారికి సంబంధించి సచివాలయంలో సెక్రటరీని సంప్రదిస్తే తిరిగి మరోసారి ఇంటిని బృంద సభ్యులు స్వయంగా పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి నివేదిక సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ సృజన వివరించారు. (డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## విద్యాభివృద్ధి కోసం 30 శాతం నిధులు ఖర్చు చేస్తా: మక్తల్ ఎమ్మెల్యే

అమరచింతలో అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వాకిటి



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : విద్యాభివృద్ధి కోసం తన నిధుల నుండి 30% ఖర్చు చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం ఆయన అమరచింత జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో 40 వేల రూపాయల వ్యయంతో నిర్మించే అదనపు గదుల నిర్మాణానికి మునిసిపల్ చైర్ పర్సన్ మంగమ్మ కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరచింత జిల్లా పరిషత్ హై స్కూల్ లో పెద్ద గ్రౌండ్ ఉండడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. పాఠశాల ప్రహరీ గోడకు కొందరు కన్నం వేస్తున్నారని అలాగే పాఠశాలలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని మధ్యాహ్నం వేళలో రాత్రి వేళలో సెలవు సమయాల్లో పోకిరిల ఆకతాయి చేష్టలను అరికట్టాలని హెచ్‌ఎం ఎమ్మెల్యేను కోరారు. పాఠశాలలో ఇలాంటివి అసాంఘిక కార్యకలాపాలు సహించనని వెంటనే పోలీస్ శాఖ చర్య తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు ప్రకాశం శ్యాం కుమార్ హనుమంతు నాయక్ ఓసిరి గారి విష్ణు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జాగర్లమూడి ఆధ్వర్యంలో డి ఆర్ కె కాలనీలో మురుగు డ్రైన్లు పూడికి తీత..



పొన్నూరు సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూర నియోజకవర్గ%శీ% శాసనసభ్యుడు, సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు నిడుబ్రోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జాగర్లమూడి సుధీర్ పర్యవేక్షణలో పట్టణంలోని 14 వ వార్డు డిఆర్ కే కాలనీలో సైడ్ కాలువల పూడికతీతను ఆదివారం చేపట్టారు. కాలనీలోని అన్ని కాలువల్లో సీల్ట్ తొలగించి మురుగు పారుదల అయ్యేటట్లు పనులు చేపట్టారు. అనంతరం శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అంటురోగాలు రాకుండా సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగవలెనని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఒక్క రోజే కాలనీలో మురుగు కాలువలు యుద్ధ ప్రాతిపదికపై చేపట్టినందుకు కృషిచేసిన జాగర్లమూడి సుదీర్ కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాములపాటి సాయి కృష్ణ పాటి బండ్ల చందు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎద్దు.సోంబాబు, పొన్నూరు మున్సిపల్ ఏఈ అపర్ణ ,పొన్నూరు మున్సిపాలిటీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరావు, మున్సిపాలిటీ శానిటేషన్ సెక్రటరీ గ్లోరీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. న్

## వరద సహాయక సర్వేలో పాల్గొన్న విజ్ఞాన్ విద్యార్థులు.



పొన్నూరు సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారాకి చెందిన 300 కి పైగా విద్యార్థులు విజయవాడ నగరంలోని 18 వార్డ్స్ లో అందుతున్న సహాయక చర్యల సర్వేలో పాల్గొన్నారని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి నాగభూషణ్ ఆదివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడ నగరంలోని కొన్ని ప్రాంతాలు వరద ముంపుకు గురైన విషయం అందరికీ తెలిసిందే. ఈ ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అందించిన సహాయక కార్యక్రమాలు, వివిధ రకాల సేవా కార్యక్రమాలు సరిగా అందాయా లేదా అనే సర్వేలో తమ యూనివర్సిటీ కి చెందిన విద్యార్థులు పాల్గొన్నారని వెల్లడించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తమ యూనివర్సిటీ కి చెందిన విద్యార్థులు ముమ్మరంగా పర్యటించి వారికి సరైన సమయంలో ఆహారం అందుతుందా లేదా? ప్రభుత్వం అందించిన రేషన్ వారికి చేరిందా లేదా ? వారికి అందుతున్న సహాయక చర్యలు బాగున్నాయా లేదా? వారు నివసిస్తున్న ప్రాంతాల్లో శానిటేషన్ జరిగిందా లేదా? వారి ఇళ్లకు విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరా జరుగుతుందా లేదా? ముఖ్యమంత్రి మరియు ఇతర ప్రభుత్వ అధికారుల పనితీరుపై మీరు సంతృప్తిగా ఉన్నారా లేదా అనే అంశాలపై ఎప్పటికప్పుడు ప్రజల నుంచి డేటా సేకరించి ప్రభుత్వం అందించిన గూగుల్ లింక్ లో తమ విద్యార్థులు అప్డేట్ చేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎవరైనా అనారోగ్యంతో ఉన్నారా? తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నారా లేక దగ్గు, జలుబుతో ఇబ్బంది పడుతున్నారా? వరదల వల్ల సంబంధిత కుటుంబం ఎంత నష్టపోయారు అనే విషయాన్ని కూడా సేకరించి సంబంధిత లింక్ లో పొందుపరుస్తున్నారని వెల్లడించారు. ఏదైనా ప్రాంతాల్లో సహాయచర్యలు సరిగా జరగకపోయినా వెంటనే తమ విద్యార్థులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళుతున్నారని పేర్కొన్నారు. వరద సహాయక చర్యల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పి నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్మెస్ రఘునాథన్, విజ్ఞాన్ లారా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల డీన్స్, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద కార్యక్రమం



నందలూరు,సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :మండలంలోని పాటూరు గ్రామ పంచాయతీ ఎగువ కుమ్మర పల్లి గ్రామంలో జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు సహకారంతో వినాయక చవితి పండుగలో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య విగ్రహం వద్ద ఆదివారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి, జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు పాల్గొని భక్తులకు, గ్రామస్తులకు, అందరికి స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామ ప్రజలు, యువకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయానికి వెండి పళ్ళెం వితరణ



నందలూరు,సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయానికి రాజంపేట వాస్తవ్యులు యచ్ఛ రమేష్ బాబు వీరి ధర్మపత్ని క్రీశే: సుప్రజ జ్ఞాపకార్థం వీరి కుటుంబ సభ్యులు అమ్మవారి ఆలయానికి 650 గ్రాముల వెండి పళ్లెం ఆలయ నిర్వహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ఎంబలూరు నరసింహ శెట్టి, ఆలయ మాజీ అధ్యక్షులు గెలివి మల్లికార్జున శెట్టి, మేడ వెంకట కుమార్, ఎంబలూరు నరసింహ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా చేసిన పాపాలే రైతులకు శాపాలు: కేంద్రమంత్రి పెమ్మసాని.




పొన్నూరుసెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అవినీతి అక్రమం దోపిడి పాపాలే లేడు రాష్ట్రంలో రైతులకు ప్రజలకు శాపాలుగా మారాయని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలంలోని శేకూరు, వివెన్ పాలెం గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో కలిసి పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వ 5సం కాలంలో రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని పేర్కొన్నారు. పంట పొలాలకు ప్రధానమైనటువంటి మురుగునీరు, పంటనీరు పారు, కాలువలను మరమ్మత్తులు చేయకుండా వదిలేయడం వల్ల రైతులు పంట నీరు పెట్టుకోవాలన్నా విపత్తుల సమయంలో మురుగునీరు బయటకు పంపించుకోవాలన్నా, కాలువలు మరమ్మత్తులు లేకపోవడం వల్ల నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో సాగు త్రాగునీటి కాలువలు ఆధునికరిస్తామని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ వరద ముంపుకు గురైన పంట పొలాలను నష్టం అంచనాలు వేయించి త్వరలో రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని అలానే ముంపుకు గురైన కాలనీలలో ప్రజలకు ఆదుకునేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు, కూటమి శ్రేణులు రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు శుద్ధ నీరు అందించండి: కమిషనర్ రమేష్ బాబు.



పొన్నూరుసెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం నిడుబ్రోలులో ఉన్న రక్షిత నీటి పథకాన్ని ఆదివారం పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు సందర్శించారు. 100 ఎకరాల చెరువు నుండి నీరు పంపింగ్, శుద్ధి కర్మాగారం యూనిట్ ను ఆయన పరిశీలించారు. నిబంధన ప్రకారం నీటిని శుద్ధి చేసి అవుట్ లెట్ ద్వారా పట్టణ ప్రాంతంలో శుద్ధ నీరు విడుదల చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

## రెండు రాష్ట్రాల అధ్యక్షుని కలిసిన కాంగ్రెస్ నాయకులు






జనం రిపోర్టర్ న్యూస్ హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : హైదరాబాదులో వారి స్వగృహంలో నూతనంగా తెలంగాణ వ్యవసాయ , రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ గా నియమింపబడినటువంటి కోదండ రెడ్డిని ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతుపక్షపాతి, రైతాంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం తపించే అపర భగీరథుడు భీష్మ పితామహుడు అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి క్రిష్ణా రెడ్డి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు రమేష్ హుజురాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకులు స్వామిరెడ్డి చెల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అలియాస్ ఆకుల విజయ కుమార్, (బాబు)



నార్పల, సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట చైతన్య కాలనీ బేల్దార కాలనీ సిపిఎం కాలనీ జంగాల కాలనీలకు వెళ్ళు దారి అధ్వానంగా ఉందని తెలుసుకొని తన పెద్ద మనసుతో అర్థం చేసుకొనితన సొంత నిధులతో మట్టిని తోలిస్తున్న నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయకుమార్ (బాబు) గారికి ఆయా కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు

## ప్రజాసేవ దేంగా మార్చుకున్న గాదె ప్రభాకర్

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంటసెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ఉన్న ఊరునే కన్న తల్లిలా భావించి ప్రజాసేవ చేసుకుంటూ ప్రతి పేద కుటుంబాలు కు నిలిచిన గంద్రపల్లె సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు గాదె ప్రభాకర్ పటేల్ జమ్మికుంట మండలం లోని గంద్రపల్లి గ్రామంలో ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహకారం అందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ తన స్వగ్రామంలో కీ"శే " ఆషాడపు రాజయ్య ఆరోగ్యంబాలేక చనిపోవడం జరిగింది అకాల మరణం తెలవగానే హుటాహుటిన గ్రామానికి చేరుకొని తనవంతుగా కుటుంబానికి 25 కిలోల బియ్యం పుల్లయ్య అచ్యుత్ రావు నగదు 2000 రూపాయలు బాధ్యత కుటుంబానికి సంబంధించిన భార్య ఎల్లమ్మకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భం గా విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామంలో జరిగే ప్రతీ కార్యక్రమంలో తన వంతు సేవలందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ అభినందిస్తూ ఆ దేవుడు ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆనంద వ్యక్తం చేశారు ఊర్లో ఉన్న మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా కోరుకుంటు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

## సాంబయ్యపల్లెలో చెక్కుల పంపిణీ కార్యక్రమం



చొప్పదండి,సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : ఎమ్మెల్యే మేడిపల్లి సత్య ఆదేశాల మేరకు చొప్పదండి మండలం సాంబయ్య పల్లె గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిది.ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీన్, కాట్న పెల్లి మాజీ ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కళా తపసివ్వి డాక్టర్ గరికపాటి రాజారావు 61వ వర్ధంతి.




పొన్నూరు సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ : కళ కళ కోసంకా దు, కళ ప్రజలకోసమని, కళ జనజీవన స్రవంతిలో భాగమని ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరేటి రామారావు అన్నారు.ప్రజానాట్యమండలి వ్యవస్థాపకుడు,రచయిత, నటుడు, దర్శకుడు,డాక్టర్. గరికపాటి రాజారావు 61వ వర్థంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన డాక్టర్ గరికపాటి రాజారావు వర్ధంతి సభకు పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు జంపని గోవింద రాజు అధ్యక్షత వహించగా అరే టి రామారావు మాట్లాడుతూ సామాజిక అవసరాల నుండి కళ ఉద్భవిస్తుం దని, ఆఅవసరాలు తీర్చలేని కళ మృతప్రాయమని, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు హిరేన్ ముఖర్జీ కళల పై చేసిన ఉపన్యాసం డాక్టర్ గరికపాటి రాజారావు ను వెంటాడిదన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలములో సుంకర, వాసిరెడ్డి వ్రాసిన ముందడుగు,(1946) తరువాత మాభూమి(1947) ప్రజల్లో విశేషమైన పోరాట పట్టిమను ఉ సి గొల్పాయని అనారు.భూమికోసం,భుక్తికోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగిన మహత్తర సాయుధతెలంగాన రైతాంగ సాయుధ పోరాట మే మాభూమి "నాటక ఇతివృతమన్నారు. అందుకే 200. దళాలతో మాభూమి నాటకం ఆంధ్ర రాష్ట్రం అంతటా వెయ్యికి పైగా ప్రదర్శనలు ఇవ్వటం జరిగిందన్నారు. తరువాత ప్రజానాట్య మండలి పై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించినదని అన్నారు. పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు జంపని. గోవింద రాజు అధ్యక్షత వహించగా ప్రజా నాట్యమండలి గాయకుడు. గంటా. రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ డాక్టర్ గరికపాటి రాజారావు వైద్య వృత్తిలో ప్రజలకు సేవ చేస్తూనే కళల ద్వారా ప్రజలను చైతన్య% %చేయుట మే లక్ష్యంగా పని చేశారని, నాటకంలో స్త్రీ పాత్రలను స్త్రీ లే వేయాలని,ప్రజానాట్యమండలి కళాకారుల వారి భార్యల చే ఆయా పాత్రలు వేయించి చరిత్ర సృష్టించారు అని అన్నారు. గరికపాటి రాజారావు 1915 ఫిబ్రవరి 5 న జన్మించారని, ఆయన తన నటనా ఖారా?న నుండి జమున, వాణిశ్రీ,%+%. వరలక్ష్మి, గుమ్మడి, మిక్కిలినేని, అల్లు. రామలింగయ్య,కాకరాల, చదల వాడ, లాంటి ఎందరో కళాకారులను తయారు చేశారని అన్నారు. చివరకు అనారోగ్యం కారణంగా 1963సం. సెప్టెంబరు 8వ తేదీన మద్రాసులో మరణించారు.ఈకార్యక్రమంలో గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, గాయకులు గుంపుల. చిట్టి బాబు, మురళీ, రాజబాబు, రాజేంద్ర,డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం.. కంచరపాలెంలో కూలిన రైల్వే గోడ



**అమరావతి,:** విశాఖలో కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ప్రమాదం తప్పింది. జోరు వానలకు తడిచి గోడలు కూలిపోతున్నాయి. మరోవైపు.. కంచరపాలెంలో రైల్వే గోడ కూలిన ఘటన చోటు చేసుకుంది. దీంతో.. తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. గవర కంచరపాలెంలో ఇళ్లకు ఆనుకొని రైల్వే గోడ ఉండటంతో.. అది కూలి కార్లు, బైక్ లు, కరెంట్ పోల్స్ ధ్వంసం అయ్యాయి. ఇదిలా ఉంటే.. కూలిన రైల్వే గోడ పక్కన వినాయక మండపం ఉంది. గోడ కూలిన సమయంలో వినాయక మండపంలో చిన్నారులు ఉన్నారు. అయితే.. మండపంలో ఉన్న చిన్నారులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వానలకు మిగిలిన రైల్వే గోడ ఎక్కడ కూలి విద్యుత్ స్తంభాలు, ఇంటిమీద పడిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు.. బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం బలపడి తీవ్ర వాయుగుండంగా మారనుంది. దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో పలు ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఈ క్రమంలో.. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచనతో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అంతేకాకుండా.. విశాఖ, అల్లూరి జిల్లా, అనకాపల్లి, కాకినాడ, యానంలకు భారీ వర్షంతో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు విశాఖ వాతావరణ శాఖ అధికారులు. విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఫ్లాష్ ఫ్లాట్ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తీవ్రవాయుగుండం ప్రభావంతో తీరం వెంబడి గంటకి 40 నుంచి 50 కి.మీ గరిష్టంగా 70 కిలోమీటర్ల బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. రేపు సాయంత్రం లేదా రాత్రి పూరి– దిఘా మధ్య తీవ్ర వాయుగుండం తీరాన్ని దాటే అవకాశం ఉందన్నారు. కళింగపట్నం, భీమునిపట్నం, గంగవరం, కాకినాడ పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు విశాఖ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం..

### కోస్తా జిల్లాల్లో అతిభారీ వర్షాలు

వాయవ్య బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోంది. కళింగపట్నంకి తూర్పున 280 కి.మీ., గోపాల్‌పూర్‌కి తూర్పు–ఆగ్నేయంగా 230 కి.మీ.,పారాదీప్ కి దక్షిణ–ఆగ్నేయంగా 260 కి.మీ , దిఘాకి దక్షిణంగా 390 కి.మీ దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. రేపు సాయంత్రం లేదా రాత్రి పూరీ–దిఘాల మధ్య వాయుగుండం తీరాన్ని దాటే అవకాశం ఉంది. రానున్న రెండు రోజులలో కోస్తా జిల్లాలలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ శాఖ ముఖ్య అధికారి కేవీఎస్ శ్రీనివాస్ వెల్లడించారు. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, యానాంలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదైయ్యే (ఫ్లాష్ ఫ్లడ్ ) అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు గరిష్టంగా 70 కిలోమీటర్లు బలమైన గాలులు వీచే అవకాశం ఉందని కేవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. రానున్న మూడు రోజులు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. కళింగపట్నం, భీమిని పట్నం, గంగవరం, కాకినాడ పోర్టులలో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గడిచిన 24 గంటలలో అత్యధికంగా విజయనగరంలో కళింగ పట్నం 11 సెంటిమిటర్ల వర్షపాతం నమోదైంది.

## శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకుల సహకారంతో నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేముసైతం కార్యక్రమం మొదలుపెట్టిన విషయం తెలిసిందే ఈ కార్యక్రమానికి పురస్కరించుకొని మిగిలిన భోజనమే కాకుండా తనే స్వయంగా 70 మంది సరిపడా భోజనాన్ని అందిస్తామని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్వాహకులు తెలియజేయడం జరిగింది అన్నట్టుగానే ప్రతి శనివారం భోజనాన్ని అందిస్తూ వస్తున్నారు. ఈ శనివారం కూడా 70 మందికి సరిపడా మంచి భోజనాన్ని అందువడం జరిగింది భోజనాన్ని సంఘం సభ్యురాలు జాజాల రాగమ్మ గారి చేతుల మీదుగా నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది మిగతావారు కూడా ముందుకు వచ్చి మీకు చేతన ఎంత సహాయం చేయాలని మరిన్ని వివరాలకు 8500009928 నంబర్ను సంప్రదించాలని ఈ సందర్భంగా రాగమ్మ గారు తెలియజేయడం జరిగింది

## వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత

-క్రేన్ లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాం

-ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలి

-జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి ఐపీఎస్ గారు



రేపల్లె **సెప్టెంబర్ 08 జనం రిపోర్టర్ :** వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ఆదివారం రేపల్లె పట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణా నదిపై ఉన్న పెనుమూడి వారధి వంతెన వద్ద వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశంలో తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లనుఎస్పీ స్వయంగా పరిశీలించారు.వినాయక చవితి అనంతరం నుండి వినాయక విగ్రహాల నిమర్జనాలు మొదలవుతాయి. నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సజావుగా జరిగేందుకు వీలుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యేక ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు తెలియచేసారు.విగ్రహాల నిమజ్జనాలలో ఎలాంటి అపశ్రుతులు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా, ప్రమాదాలు సంభవించకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన సమయంలో చిన్న పిల్లలను, మద్యం మత్తులో ఉన్నవారిని అనుమతించరాదన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, ఫ్లడ్ లైట్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు మొదలైనవి ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వినాయక నిమర్జనాలు జరిగే ప్రతిచోట పోలీసు శాఖపరంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. రేపటి నుండి నిమర్జనం కార్యక్రమాలు ఉంటాయన్నారు. వినాయక విగ్రహాలు నిమర్జనం చేసే ప్రతి చోట కూడా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. బాపట్ల జిల్లాలో వినాయక విగ్రహాలు నిమర్జనం చేసే ప్రాంతాల్లో సూర్యలంక, వాడరేవు, కృష్ణా నదిపై ఉన్న పెనుమూడి వారధి ముఖ్యమైన ప్రాంతాలని, ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఈ ప్రాంతాలలోనే నిమర్జనాలు చేస్తారన్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. విగ్రహాల నిమర్జనానికి క్రేన్ లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. ఫ్లడ్ లైట్ లు ఏర్పాటు చేశామని, నిమర్జనానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ పరంగా, శాంతిభద్రతలపరంగా ఎటువంటి విఘాతం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భక్తులు ప్రతిష్టించుకున్న విగ్రహాలను కాలువలు, చెరువులు, నదుల వద్ద నిమర్జనం చేసే ప్రాంతాలను ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు ముందుగానే గుర్తించి, అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలిపారు. నిమర్జనం కోసం వచ్చే భక్తులు, విగ్రహాలు ప్రతిష్టించిన కమిటీ వారు పోలీసు వారు సూచించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించి పోలీస్ వారికిసహకరించాలన్నారు. పోలీసు వారు సూచించే సూచనలు ప్రజల సౌకర్యార్థమేనని గ్రహించి, పోలీసులతో స్నేహంగామెలుగుతూ ప్రతి విషయంలో సహకరించి, గణేష్ చతుర్థి పండుగను ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైనవాతావరణంలో జరుపుకోవాలని కోరారు...

# హిందూ టీచర్లకు నిలువనీడేది...




ప్రపంచంలో ఎక్కడైనా గురువుకు ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. భారతదేశంలో కూడా ఇదే స్థితి ఉంది. కానీ మతోన్మాదంతో చెలరేగిపోతున్న బాంగ్లాదేశ్‌లో హిందూ ఉపాధ్యాయులు అనేక అవమానాలు, ఛీత్కారాలు, దూషణలు ఎదుర్కోవలసిన దుస్థితి దాపురించింది. జిహాద్ ఉగ్రవాద భావజాలాన్ని తలకెక్కించుకున్న ముస్లిం విద్యార్థులు కాఫిర్లు అయిన హిందూ ఉపాధ్యాయులు ముస్లిం సమాజంలో విద్యను బోధించడానికి అనర్హులని, వెంటనే పదవులకు రాజీనామా చేయాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హుకుం జారీ చేసి, అనేకమంది ఉపాధ్యాయుల చేత బలవంతంగా రాజీనామా ఇప్పించారు. కొంతమందిపై భౌతిక దాడులకు దిగినట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతవరకు దాదాపు 70 మంది చేత బలవంతంగా రాజీనామా చేయించారు. అయితే ఈ అంశంపై బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షుడు మహమ్మద్ యూనస్ ఈ విషయంపై నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది.

### తమ దేశాన్ని తామే తగలబెట్టుకుంటూ..

ఇక బంగ్లాదేశ్‌లో సామాన్య హిందువులు, హిందూ ఉద్యోగులు, హిందూ వ్యాపారులు ఆ దేశంలోని ముస్లింల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి మనుగడ సాగిస్తున్నారు. రిజర్వేషన్ల సాకుతో షేక్ హసీనా ప్రభుత్వం పైన తిరుగుబాటు చేసి, బలవంతంగా రాజీనామా ఇప్పించి, దేశం నుండి పారిపోయేటట్లు చేసిన బంగ్లాదేశ్ ముస్లిం సమాజం భవిష్యత్తులో అనేక విపత్కర పరిణామాలను చవిచూడక తప్పదు! మత ఉన్మాదంతో తమ దేశాన్ని తామే తగలబెట్టుకుంటున్నారు. 1971లో పాకిస్తాన్ సైన్యం బంగ్లాదేశ్‌లోని ముస్లింలను ఊచకోత కోసింది. మన దేశ సైనిక సహకారంతో పాకిస్తాన్ కబంధహస్తాల నుండి బంగ్లాదేశీయులు విముక్తిని పొందారు. ఆ కృతజ్ఞత కూడా లేకుండా, హిందువులపై అమానుష దాడులకు ఒడిగట్టడం క్షమార్హం కాదు.

### హిందువుల బలహీనత అదే!

వాస్తవంగా పాకిస్తాన్‌లో దేశ విభజన నాడు 9% హిందువులు ఉండేవారు. నేడు అక్కడ హిందువులు 1.6 శాతం మాత్రమే. ఇక బంగ్లాదేశ్ 1947లో 29 శాతం హిందువులు ఉండేవారు. ప్రస్తుతం వారి సంఖ్య 9.1 శాతం మాత్రమే. దేశం మతం ఆధారంగా విభజింపబడడానికి, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో హిందువులు ఊచకోతలకు గురి కావడానికి ప్రధాన కారణం హిందువులే అని చెప్పాలి. సుసంఘటిత ముస్లిం సమాజం ముందు కులకంపుతో కునారిల్లే అసంఘటిత హిందూ సమాజం సరైన స్థితిలో నిలబడకపోవడం! ఇక లౌకిక వాద ముసుగు వేసుకొని రాజకీయాలు నడిపే హిందూ రాజకీయ నాయకులకు మతం ఆధారంగా దేశ విభజన అధికార ఫలాలు అందుకోవడానికి ఈ పరిస్థితి ఒక సోపానమైంది. ముస్లిం సమాజ మానసిక స్థితిని అంచనా వేయకుండా పాక్, బంగ్లాదేశ్‌లలో సామాన్య హిందువులను మనుగడ, రక్షణ గురించి ఆలోచించకుండా, అక్కడ వదిలి వేసి, తమ పలుకుబడిని ఉపయోగించుకుని, సైన్య సహకారంతో భారతదేశానికి వచ్చి స్థిరపడిపోయారు కుహనా లౌకికవాద హిందూ రాజకీయ నాయకులు. వీరిని హిందువులు తమ నాయకులుగా ఊహించుకోవడమే హిందువులు చేసిన పెద్ద తప్పు!

### మన నాయకుల స్పందన ఏది?

బంగ్లాదేశ్‌లో హిందువులపై అమానుష దాడులు జరుగుతున్నా– లౌకిక వాద హిందూ రాజకీయ నాయకుల్లో కనీస స్పందన లేకపోవడానికి కారణాలను హిందువులే వెతుక్కోవాలి. లౌకికవాదం, సమాన హక్కులు, ప్రజాస్వామ్యం అంటూ సొల్లు కబుర్లు చెప్పే స్వయం ప్రకటిత మేధావుల గొంతులు ఎందుకు మూగబోయాయి? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు దొరకవు. ఇక చివరగా బంగ్లాదేశ్లో హిందూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దుస్థితిపై భారతదేశంలో ఉపాధ్యాయులు స్పందించకపోవడానికి కారణాలు తెలిసి రావడం లేదు. ఈ విషయంపై స్పందిస్తే–ఆర్థిక ప్రయోజనాలు ఒనగూరే అవకాశం లేదనేమో!

# ఆలస్యంగా జరిగే న్యాయం.. న్యాయమేనా



కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో జరిగిన హేయమైన ఘటన తలుచుకుంటేనే ఒళ్లు గగుర్పాటు వస్తోంది. పోస్టుమార్టం రిపోర్ట్ చూస్తుంటే హృదయం ద్రవించి పోయింది. సగటు మనిషిగా రక్తం మసులుతోంది. ఎందుకీ దారుణం? ఏదీ కారణం? సవతి తల్లి వేధింపులకు గురవుతున్న ఒక బాలిక గాథని సుమోటోగా తీసుకుని పరిష్కారం సూచించిన కోర్టు హత్యాచార ఘటనలను ఎందుకని సుమోటోగా తీసుకోదు? ఘోరం జరిగిపోయిందని ఆయేషా తల్లిదండ్రులు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే తీర్పురావటానికి నాలుగేళ్లు ఎందుకు పట్టాలి? 'ఆలస్యంగా జరిగే న్యాయం న్యాయమే కాదు' అన్నాడు అంబేద్కర్. కుటుంబ కలహాలను పరిష్కరించడానికి కుటుంబ న్యాయస్థానాలు ఉన్నప్పుడు, మహిళల పట్ల ఇన్ని మారణ హెూమాలు, ఇన్ని దారుణాలు, ఇంత క్రూరంగా జరుగుతున్నప్పుడు వాటిని విచారించి సత్వరమే తీర్పునివ్వడానికి మహిళా న్యాయస్థానాలు ఎందుకు ఉండకూడదు శంషాబాద్‌లో దిశ ఘటన జరిగినప్పుడు ఒంటరి గా నిర్మానుష్య ప్రదేశాల్లో సంచరించడమే కారణమని చాలామంది అన్నారు సరే. మరీ ఈ ఆర్జీకర్ ఘటనలో వైద్యురాలు రోగులకు సేవ చేస్తూ ఆసుపత్రి విధుల్లోనే ఉంది కదా? మరి ఈమె ఎందుకు హత్యాచారానికి గురయింది? ఈ ఘటన నుంచి తేరుకోకముందే మహారాష్ట్రలో నర్సరీ పిల్లలపై అఘాయిత్యం జరిగింది. గత జనవరిలో కర్నూలులో ఒక 60 ఏళ్ల వ్యక్తి తొమ్మిదేళ్ల పాపపై అఘాయిత్యానికి పాల్ప డ్డాడు. కొద్దిరోజుల క్రితం డెహ్రాడూన్‌లో ప్రభుత్వ ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు ఒక టీనేజీ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వివాహాలై, పిల్లలకు తండ్రు లై, ప్రభుత్వ పరిధిలో పనిచేసే వీళ్లకు మహిళల పట్ల ఏ విధమైన బాధ్యతను కలిగి ఉండాలో తెలియదా? మరి ఎందుకని పాశవికంగా ప్రవర్తించారు

### చట్టం దృష్టిలో అందరూ సమానమేనా?

దిశ ఘటనలోని నిందితులను ఎన్‌కౌంటర్ చేసి కఠినంగా వ్యవహరించిన పోలీసులు.. అసిఫాబాద్ లో జరిగిన లక్ష్మీ విషయంలో ఎందుకని ఉదాసీనంగా వ్యవహరించారు? కారణం.. దిశ ఘటన నగరంలో జరగడం. అందుకే ఇది ఎక్కువ ప్రచారం అయ్యి ప్రజలు నిరసనలు, ర్యాలీలు పెద్ద మొత్తంలో చేయటంతో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేసింది. కాకపోతే విచారణ జరుగుతున్నప్పుడే నిందితులు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఆసిఫాబాద్ ఘటనలో కూడా బాధితురాలు హత్యాచారం వల్ల కిరాతకంగా చంపబడింది. ఇది మారుమూల ప్రాంతంలో జరిగింది. దిశ ఘటనకు స్పందించిన విధంగా లక్ష్మీ విషయంలో ప్రభుత్వం ఎందుకని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయలేదు? ప్రచార వ్యాప్తిని బట్టి, ప్రజల ఒత్తిడిని బట్టి తీసుకునే చర్య వల్ల జరిగే దాన్ని న్యాయం అంటారా? బాధితులకు న్యాయం చేయడానికి అది ప్రాతిపదిక అవుతుందా? చట్టం దృష్టిలో అందరూ సమానమే అన్న నమ్మకం ఉంటోందా? ఇలా ఒక్కో వ్యక్తికి ఒక్కోలా స్పందిస్తుంటే చట్టం అంటే భయ భక్తులు ఏర్పడతాయా

### వీరికి సంస్కారం ఎవరు నేర్పాలి?

పాతికేళ్ల యువకులు నేరం చేస్తే తల్లిదండ్రుల పెంప కం కారణమని అనుకోవచ్చు. కానీ 30 దాటిన వారు, ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వాళ్లు, 60 సంవత్సరాలు నిండిన వాళ్లు ఇటువంటి అకృత్యాలకు పాల్పడుతుంటే ఎవరి లోపం అనుకోవాలి? ఏది కారణమనుకోవాలి? మానసికంగా సొంత ఆలోచన కలిగి నిర్ణయాలు తీసుకోగలిగిన వీళ్లకు సమాజంలోని మంచి చెడులను గురించి ఏ తల్లి చెప్పాలి? ఏ తండ్రి నేర్పాలి? ఘటనా స్థలం ఇది అదని కాకుండా ఘోరాలు జరుగుతున్నాయి. ఇటువంటి నేరాలకు తల్లిదండ్రుల పెంపకం కూడా ఒక కారణం. ఎందుకంటే సమాజంలో జరిగే సంఘటనల పట్ల కుటుంబం స్పందించే తీరే పిల్లలమానసిక వైఖరిని ప్రభావితం చేస్తుంది. దానిని బట్టే సంస్కారం ఏర్పడుతుంది. అయితే ఎక్కువ మందిలో పెరుగుతున్న కొద్దీ ఆ భావాలు చుట్టూ ఉన్న సమాజం, సంఘటనల ప్రభావం వల్ల మారిపోతూ ఉంటాయి. ఏతల్లి కూడా బూతు మాటలు నేర్పదు. ఏ తండ్రి కూడా మద్యం అలవాటు చేయడు. ఇవి సమాజం నుంచి ఏర్పడ్డ అలవాట్లే. మరి సమాజంలో ఏది మంచో ఏది చెడో ఎవరు చెప్పాలి?

### ఉపాధ్యాయుడు వేతన జీవిగా మిగిలిపోతే..

బాల్య దశలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల ప్రభావం కూడా ఉంటుంది పిల్లల మీద. తల్లిదండ్రులకు తెలియని, చెప్పలేని ఎన్నో విషయాలు ఉపాధ్యాయుడు బోధించగలడు. అందుకే 'సమాజ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది' అన్నారు కొఠారి. ఐతే ప్రస్తుతం టీచర్లు చదువు మాత్రమే నేర్పగలుగుతున్నారు. ఈ చదువు వల్ల కేవలం జ్ఞానం మాత్రమే వస్తుంది. సంస్కారం క్రమశిక్షణ వల్లనే వస్తుంది. తరగతి గదిలో ఉపాధ్యాయులు తమ వృత్తికి పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోతున్నారు? కారణం క్రమ శిక్షణ తప్పాడని విద్యార్థిని మందలించినందుకు తల్లిదండ్రులే ఉపాధ్యాయునిపై గొడవకు దిగి నానా యాగి చేయడం. ఇలాంటి తల్లిదండ్రులు ఉన్నప్పుడు ఉపాధ్యాయుడు అంటే ఏ విద్యార్థికైనా గౌరవం ఉంటుందా? రోజూ బడికి రావాలి అన్నందుకు బిహార్‌లో ఓ విద్యార్థి టీచర్‌పైకి తుపాకీ గురి పెట్టాడు. ఇట్లాంటి భయానక పరిస్థితులలో ఉపాధ్యాయుడు వేతనజీవి మాత్రమే కాగలడు కానీ గురువు ఎలా అవ్వగలడు? బాల్య దశలో క్రమశిక్షణ ఉంటేనే అది మున్ముందు మంచి వైపు నడిపిస్తుంది. అలాంటి అవకాశం ఇప్పుడున్న విద్యా వ్యవస్థలో ఉందా?

### సత్వరం శిక్ష విధించగలిగితేనే..

దిశ నిందితుల ఎన్‌కౌంటర్ తర్వాత కూడా కొన్ని అకృత్యాలు జరిగాయి కదా వాటి మాటేమిటి? అందుకే హత్యాచారం శిక్షలు అట్లాగే కొనసాగుతూ ఉంటే 'దెబ్బలకు దేవుడైనా భయపడతాడు' అన్నట్లు తక్కువ కాలంలోనే నేరాలను అరికట్టవచ్చు. శిక్షలు లేకపోతే భయం ఎలా ఉంటుంది? ఒక ఇంటి ముందు 'కుక్క ఉన్నది జాగ్రత్త' అని బోర్డు కనబడితే ఆ కుక్క చిన్నదో పెద్దదో తెలియకపోయినా గేటు తెరవక ముందే అప్రమత్తం అవుతాం. భయం వల్ల ఉండే ప్రతిస్పందన అది. అందుకే రాష్ట్రానికి ఒక మహిళా కోర్టు ఏర్పాటయి నిందితులకు సత్వరమే శిక్ష విధించగలిగినప్పుడే ప్రజల్లో చట్టం పట్ల నమ్మకం, గౌరవం, భయం పెరుగుతుంది. అప్పుడు మాత్రమే ఈ ఘోరాలు చూడకుండా ఉండే అవకాశం ఉంటుంది.

# సృజనతోనే చదువులకు వెలుగు



ప్రపంచాన్ని మార్చగలిగే శక్తివంతమైన ఆయుధమే విద్య అని నెల్సన్ మండేలా పేర్కొన్నారు. ఈ విద్య ప్రాధాన్యతను వివరించడానికి యునెస్కో నిర్దేశించినదే అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం. భారతదేశం సామాజిక, ఆర్థిక పురోగతికి అక్షరాస్యత కీలకంగా మారింది. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే 80% అక్షరాస్యత ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్షరాస్యత సాధనలో చిత్తశుద్ధిగా వ్యవహరించాలి. నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసి ఫలితాలు రాబట్టాలి. నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి. అందరికీ విద్య చేరువ కావాలంటే ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాలి. బాలికా విద్యను ప్రోత్సహించాలి. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సృజన శక్తికి పెద్దపీట వేయాలి. సాంకేతికత అందిపుచ్చుకుని ఉపాధ్యాయులకు శిక్షణ అందించాలి. ఉపాధి ఆధారిత ఉన్నత విద్యా కోర్సులను తీసుకురావాలి. అప్పుడే దేశం విజ్ఞాన భాండాగారంగా వెలుగొందే అవకాశం ఉంటుంది.

### బడ్జెట్‌లో విద్యా కేటాయింపులు..

2024–25 రాష్ట్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణాలో విద్యకు కేటాయింపులు చాలా తక్కువనే చెప్పవచ్చు. అక్షరాస్యత పెంపు మందగమనంలో కొనసాగడానికి నిధుల కొరత కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. బడ్జెట్ మొత్తం రూ. 2.91 లక్షల కోట్లు కాగా దీనిలో విద్యకు రూ. 21,292 కోట్లు మాత్రమే కేటాయించారు. మహారాష్ట్రలో రూ. 80,437 కోట్లు, ఉత్తరప్రదేశ్‌లో రూ. 75,165 కోట్లు, రాజస్థాన్‌లో రూ. 49,627 కోట్లు, తమిళనాడులో రూ. 43,799 కోట్లు, పశ్చిమబెంగాల్‌లో రూ. 43,466 కోట్లు కేటాయించడం గమనార్హం. జాతీయ గణాంక కార్యాలయం (ఎన్.ఎస్.ఓ) విడుదల చేసిన 2023 సంవత్సర లెక్కల ప్రకారం పై రాష్ట్రాలు వరుసగా 84.8%, 73%, 69.7%, 82.9%, 80.5% అక్షరాస్యత రేట్లు సాధించాయి. తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత అక్షరాస్యత రేటు మాత్రం 72.8%. బడ్జెట్‌లో విద్యా కేటాయింపులు పెంచడం ద్వారానే రాష్ట్ర అక్షర్యాస్యతలో మిగిలిన గ్యాప్‌ని తొలగించగలం.

### విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని..

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా రూ.1,100 కోట్లతో రాష్ట్రంలోని 25 వేల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సౌకర్యం, నూతనంగా రాష్ట్రంలో విద్యా కమిషన్ ఏర్పాటు, రాష్ట్రంలోని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో నైతిక విలువల బోధనకు కేరళ తరహా వ్యవస్థ ఏర్పాటుకు సన్నాహాలు, జిల్లా కలెక్టర్లకు తరచు విద్యాసంస్థలు తనిఖీలు చేసేలా ఆదేశాలు, రూ. 5 వేల కోట్లతో 30 కాంప్లెక్స్‌ల్లో 120 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (యంగ్ ఇండియా పేరుతో) భవనాల నిర్మాణం చేపట్టడం వంటి పలు చర్యల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అక్షరాస్యత సాధించిన జిల్లాగా హైదరాబాద్ (83.24%) ఉండగా జోగులాంబ గద్వాల జిల్లా 49.87%తో అతి తక్కువ అక్షరాస్యత సాధించిన జిల్లాగా నిలిచింది. రాష్ట్రంలో గ్రామీణ అక్షరాస్యత 57.30% కాగా పట్టణ అక్షరాస్యత 81.09%. విద్యారంగంలో ఇంకా ఎదురవుతున్న సవాళ్లని వాటి పరిష్కారానికి మనం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తుంది ఈ అక్షరాస్యత దినోత్సవం. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించేలా మంచి నిర్ణయం తీసుకుంటాయని కోరుకుందాం.

## టీటీడీ అన్ని ఆలయాల్లో తిరుపతి లడ్డూలు..
# హైదరాబాద్‌లో ఎక్కడంటే..



**హైదరాబాద్, :** హైదరాబాద్‌లోని తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. ఇక నుంచి హైదరాబాద్ నగరంలో కూడా తిరుమల లడ్డూలను భక్తులకు అందుబాటులో ఉంచేందుకు టీటీడీ చర్యలు చేపట్టింది. భాగ్యనగరంలో భక్తులందరికీ లడ్డూలు అందుబాటులో ఉంచేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఎన్నో ఏళ్లుగా వారానికి ఒకసారి మాత్రమే లభించే తిరుపతి లడ్డూను ఇకపై అన్ని రోజులూ అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని హిమాయత్‌నగర్ టీటీడీ ఆలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ ప్రభు, నిరంజన్ తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భక్తులకు ఇక నుంచి ప్రతిరోజు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించనున్నట్లు తెలిపారు. హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు భక్తులకు అందుబాటులో ఉంటుంది. ఈ లడ్డూ ప్రసాదం రూ.50కే అందుబాటులో ఉంటుందని ఆలయ అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు శని, ఆదివారాల్లో మాత్రమే లడ్డూల విక్రయాలు జరిగేవి. ఇక నుంచి ప్రతిరోజూ భక్తులకు లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉంటుంది. ఇక మరోవైపు తిరుమల శ్రీవారి భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూ రుచి, వాసన, నాణ్యత పెరగనుంది. తిరుమల శ్రీవారి భక్తులకు అందించే లడ్డూ ప్రసాదంలో నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు టీటీడీ చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. లడ్డూ ప్రసాదాల నాణ్యతపై భక్తుల నుంచి వస్తున్న విమర్శలకు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఈ మేరకు శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు కర్ణాటక ప్రభుత్వ నందిని నెయ్యి వినియోగాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇటీవల తిరుమలలో భక్తులకు నిత్యం మూడున్నర లక్షల లడ్డూలను ప్రసాదంగా అందజేస్తున్న టీటీడీ తాజాగా లడ్డూ ప్రసాదం నాణ్యతను పరిశీలించి ప్రమాణాలు పెంచాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.

## యాక్సిడెంట్స్ తగ్గించడానికి కొత్త రూల్స్ తెస్తున్నాం



**హైదరాబాద్, :** ఆదివారం తెలంగాణ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర రవాణా చట్టానికి అనుబంధంగా మరిన్ని సంస్కరణలు తీసుకురాబోతున్నామని తెలిపారు. 1988 కేంద్ర వాహన చట్టానికి. సుప్రీం కోర్టు సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రత్యేక నిబంధనలు అమల్లోకి రాబోతున్నామని తెలిపారు పొన్నం ప్రభాకర్. ఉద్యోగులలో అసహనం తొలగించడానికి పెండింగ్ సమస్యలు, ప్రమోషన్స్ చేపడతామని తెలిపారు. చట్టాన్ని కఠినం చేస్తూనే.. రవాణా శాఖ ఆదాయాన్ని మరింత పెంచుతామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 6,916 లైసెన్సులు రద్దు చేశామని తెలిపారు పొన్నం. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టం తీసుకువస్తున్నామని తెలిపారు. రోడ్ సేఫ్టీ సరి చేస్తూ.. నిబంధనలను కఠినం చేయడానికి ట్రాన్స్ పోర్ట్ విజిలెన్స్ స్ట్రిక్ట్ గా పనిచేస్తుందన్నారు.ు

## ఏపీలో రైతులకు చంద్రబాబు భారీ శుభవార్త.. వారికి రూ.లక్ష



**అమరావతి,:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు, విభజిత ఏపీకి రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు నారా చంద్రబాబునాయుడు. గతంలో ఆయన కేవలం అభివృద్ధికే పెద్దపీట వేసేవారు. అయితే ప్రస్తుతం మాత్రం అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తున్నారు. రెండింటినీ సమాంతరంగా అమలు చేస్తానని ప్రకటించారు. దీనికి తగినట్లుగా జూన్ నాలుగోతేదీన కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వస్తున్నారు.


అప్పటి నిబంధనే అమలు

ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం రైతులకు రూపాయి ఖర్చులేకుండా వంద శాతం రాయితీని ఇస్తోంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ సూక్ష్మ సాగునీటి పథకానికి పెద్దపీట వేస్తుంది. ఈసారికూడా ఆ దిశగానే పయనిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరాంతానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ సాగుకు 67,500 హెక్టార్ల లక్ష్యాన్ని నిర్ధేశించింది. 2015-16లో అప్పటి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పాత నిబంధనలనే అమలు చేయనున్నారు. అవే రాయితీలను కొనసాగించనున్నారు. రైతులు తమ పేర్లను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

79,105 హెక్టార్లలో పరికరాలు కావాలని కోరిన రైతులు

అనంతపురం జిల్లాలో 37,500 హెక్టార్లు, శ్రీసత్యసాయి జిల్లాలో 30వేల హెక్టార్లలో సూక్ష్మ సాగునీటి సేద్యాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు అవసరమైన పరికరాలను అప్పగించే బాధ్యతను 26 కంపెనీలకు అప్పజెప్పారు. ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో రైతులు తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారు. 79,105 హెక్టార్లలో పంట సాగుచేసేందుకు పరికరాలు కావాలని రైతులు కోరుతున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఐదెకరాల వరకు రూ.లక్ష రాయితీ, ఐదు నుంచి 10 ఎకరాల వరకు 90 శాతం రాయితీ, పది ఎకరాల పైబడినవారికి 50 శాతం రాయితీపై రూ.2 లక్షల చొప్పున ఇస్తారు. సేద్యానికి సంబంధించిన పరికరాలకు సంబంధించి ఐదెకరాల్లోపు 55 శాతం, 12.50 ఎకరాల్లోపు 45 శాతం రాయితీని ప్రభుత్వం అన్నదాతలకు అందజేస్తోంది. త్వరలోనే పరికరాలను అందించనున్నారు.ు

## పీవోకే ప్రజలారా.. భారత్‌లో చేరండి..! రాజ్‌నాథ్ సింగ్



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రామ్‌బన్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన భాజపా ప్రచారంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేవాసులు భారత్‌లో కలిసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్ మాదిరి తాము వారిని విదేశీయుల్లా కాకుండా సొంత మనుషుల్లా పరిగణిస్తున్నామని తెలిపారు. "జమ్మూకశ్మీర్‌లో భాజపాకు మద్దతు ఇస్తే.. స్థానికంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం. మాకు పాకిస్థాన్‌తో కలిసి ఉండటం ఇష్టం లేదు.. భారత్‌కు వెళ్తామని పీవోకేలోని ప్రజలూ చెప్పేంత అభివృద్ధి చేస్తాం. పీవోకేను పాక్ ఓ విదేశీ భూభాగంగా పరిగణిస్తోంది. దాయాది దేశంలోని అదనపు సొలిసిటర్ జనరల్ కూడా ఇదే విషయాన్ని ఇటీవల ఓ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అక్కడి ప్రజలను పాకిస్థాన్ విదేశీయులుగా చూస్తోంది. కానీ, భారత్ అలా కాదు. సొంత మనుషుల్లా భావిస్తోంది. మాతో వచ్చి చేరండి" అని రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్- నేషనల్ కాన్ఫరెన్స్ పొత్తుపై కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. భాజపా ఉన్నంతవరకు జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ అసాధ్యమని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370ను రద్దు చేసిన తర్వాత జమ్మూకశ్మీర్ భద్రత పరిస్థితిలో మంచి మార్పు వచ్చిందని తెలిపారు. ఇదిలా ఉండగా.. జమ్మూకశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1) పోలింగ్ నిర్వహించనున్నారు. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# బుల్‌డోజర్ సంస్కృతికి కళ్లెం!




గత కొన్నేళ్లుగా బుల్‌డోజర్లతో చెలరేగుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం చీవాట్లు పెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఈ చీడను వదల్చడానికి ఏం చేయాలో ప్రతిపాదనలివ్వాలంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించటంతోపాటు వాటి ఆధారంగా దేశవ్యాప్తంగా అమల య్యేలా ప్రామాణిక మార్గదర్శకాలను రూపొందిస్తామని కూడా తెలిపింది. ఎక్కడైనా అడ్డదారులు పనికిరావు. పైగా చట్టబద్ధ పాలనకు ఆ ధోరణులు చేటు తెస్తాయి. కంచే చేను మేసినట్టు పాలకులే తోడేళ్లయితే ఇక సాధారణ పౌరులకు రక్షణ ఎక్కడుంటుంది? దేశంలో ఈ విష సంస్కృతికి బీజం వేసినవారు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. ఆయన్ను చూసి మొదట మధ్యప్రదేశ్ ప్రభుత్వం, ఆనక రాజస్థాన్‌లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, మహారాష్ట్రలో ఆనాటి శివసేన-కాంగ్రెస్-ఎన్సీపీల కూటమి ప్రభుత్వం ఇష్టానుసారం చెలరేగి అనుమానితులుగా నిందితులుగా ఉన్నవారి ఇళ్లు, దుకాణాలు నేలమట్టం చేశాయి. హైదరాబాద్‌లో నీటి వనరులకు సమీపంలో, డ్రెయినేజిలకు అడ్డంగా ఉన్న నిర్మాణాలను కూల్చేయటానికి 'హైడ్రా' ఏర్పాటైంది. తెలంగాణలోని ఒకటి రెండు జిల్లాల్లో కూడా అధికారులు కూల్చివేతలు సాగించారు.తమకు కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా కూల్చేశారన్న ఫిర్యాదులొచ్చాయి. ఈవీఎం సర్కారుగా అందరితో ఛీకొట్టించు కుంటున్న ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీయే ప్రభుత్వం అధికారం వచ్చిరాగానే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను కూల్చేయాలని చూసింది. హత్యలు, హత్యాయత్నాలు సరేసరి. తమకు ఓటేయ లేదన్న కక్షతో పేదజనం ఇళ్లపై బుల్‌డోజర్లు నడిపింది. ఈ దుశ్చర్యలో ఒక మాజీ సైనికుడి ఇల్లు సైతం నేలకూలింది. ఏ చట్ట నిబంధనల ప్రకారం ప్రభుత్వాలు ఈ హేయమైన పనులకు పాల్పడు తున్నాయి? హత్యలతోనూ, బుల్‌డోజర్లతోనూ ప్రజానీకంలో భయోత్పాతం సృష్టించి ఎల్లకాలమూ అధికారంలో కొనసాగవచ్చని పాలకులు భావిస్తున్నట్టు కనబడుతోంది. దీన్ని సాగనీయకూడదు. బుల్‌డోజర్ మార్క్ అకృత్యాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఎంత ఆగ్రహం వ్యక్తం చేసిందంటే... 'నిందితులు, అనుమానితులని ముద్రపడిన వారి విషయంలో మాత్రమే కాదు. ఆఖరికి నేరస్తులుగా నిర్ధారణ అయి శిక్షపడినవారి విషయంలో సైతం చట్ట నిబంధనల ప్రకారమే వ్యవహరించి తీరాలి' అని నిర్దేశించింది. చట్టబద్ధ పాలన ఎంతటి గురుతర బాధ్యతో చెప్పడానికి ఇది చాలదా? గోవధ కేసులో నిందితుడనో, అనుమానితుడనో భావించిన వ్యక్తిపై కక్ష తీర్చుకోవటానికి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటిచోట్ల ఇళ్లు, దుకాణాలూ నేలమట్టం చేసిన సందర్భాలు అనేకానేకం. ఈ పని చేశాక ఆ ఇల్లు లేదా దుకాణం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిందనో, అక్రమంగా ఆక్రమించుకుని కట్టారనో, ఎప్పుడో నోటీసులు జారీచేశామనో అధికారులు సాకులు చెబుతున్నారు. అధికారుల్లో కొందరు ప్రబుద్ధులు ఏదో ఘనకార్యం చేశామన్నట్టు విందులు కూడా చేసుకుంటు న్నారు. బాధితులు అవతలి మతస్తులైనప్పుడు కొందరు బాగా అయిందనుకుంటున్నారు. ఇది ప్రమాదకరమైన పోకడ. సమాజంలో ప్రతీకారేచ్ఛను పెంచి పోషించే దుశ్చర్య. ఇప్పుడున్న నాగరిక సమాజం ఎన్నో దశలను దాటుకుని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒక వ్యవస్థను ఏర్పర్చుకుంది. తప్పుడు వాగ్దానాలతోనో, కండబలంతోనో, ఈవీఎంలను ఏమార్చటం ద్వారానో అధికారాన్ని కైవసం చేసుకుని కేవలం అయిదేళ్లపాటు అధికారంలో ఉండటానికి వచ్చిన రాజకీయపక్షాలు ఎన్నో అగడ్తలను దాటుకుని వచ్చిన ఒక ప్రజాస్వామిక అమరికను ధ్వంసం చేయటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సాగనీయ కూడదు. నిజానికి ఈ విషయంలో ఎంతో ఆలస్యం జరిగింది. ఎవరో న్యాయస్థానానికి ఫిర్యాదు చేయాలని, పిటిషన్ దాఖలయ్యాక నోటీసులు జారీచేసి చర్యలకు ఉపక్రమించవచ్చని అనుకోవటంవల్ల ఇలాంటి దుశ్చర్యలూ, వాటి దుష్పరిణామాలు సాగి పోతున్నాయి. ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పోతున్నాయి. న్యాయస్థానాలు మీడియా కథనాలనే పిటిషన్‌లుగా స్వీకరించి ప్రభుత్వాలను దారికి తెచ్చినసందర్భాలున్నాయి. ఆ క్రియాశీలత మళ్లీ అమల్లోకి రావాల్సిన అవసరం ఉంది. ఎందుకంటేఅందరూ న్యాయస్థానాలను ఆశ్రయించలేరు. వారికి ఆ స్థోమత ఉండకపోవచ్చు. కనుకనే న్యాయస్థానాలు తమంత తాము పట్టించుకోక తప్పదు. ప్రామాణికమైన మార్గదర్శకాలు రూపొందించాలన్న సుప్రీంకోర్టు ధర్మాసనం నిర్ణయం హర్షించదగ్గదే. కానీ చర్మం మందం ప్రభుత్వాలు వీటికి తలొగ్గుతాయా? ఆమధ్య ఢిల్లీ హైకోర్టు అక్కడి అధికారులకు చేసిన సూచనలు ఈ సందర్భంగా గమనించదగ్గవి. వేకువజామునగానీ, సాయంసంధ్యా సమయం ముగిశాకగానీ ఎట్టి పరిస్థితుల్లోనూ బుల్‌డోజర్లు ప్రయోగించరాదని తెలిపింది. ముందుగా తగిన నోటీసులిచ్చి ప్రత్యామ్నాయ ఆవాసం చూపించేవరకూ అసలు కూల్చివేతలుండకూడదని చెప్పింది. కానీ ఆ తర్వాత కూడా అధికారులు దారికొచ్చిన దాఖలాలు లేవు. అందువల్లే మార్గదర్శకాలు రూపొందించేటపుడు కేవలం ఎలాంటి నిబంధనలు పాటించాలో చెప్పడం మాత్రమేకాక అసలు కూల గొట్టాల్సినంత ఆవశ్యకత ఎందుకేర్పడిందో నమోదుచేసే ఏర్పాటుండాలి. అధికారులకు జవాబు దారీతనాన్ని నిర్ణయించాలి. ప్రక్రియ సరిగా పాటించని సందర్భాల్లో కోర్టు ధిక్కార నేరంకింద కఠిన చర్యలుంటాయని చెప్పాలి. రాజకీయ కక్షతో, దురుద్దేశాలతో విధ్వంసానికి పూనుకున్న ఉదంతాల్లో వెంటవెంటనే చర్యలుండేలా చూడాలి. అన్నిటికన్నా ముఖ్యం- సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పులు, సూచనల స్ఫూర్తి కింది కోర్టులకు సైతం అందాలి. అలా అయినప్పుడే చట్టబద్ధ పాలనకు మార్గం ఏర్పడుతుంది.

# సెప్టెంబర్ మాసం... ఐపీఓల వర్షం!

## ఈ నెలలో 15కు పైగా పబ్లిక్ ఇష్యూలు
## 2010 నాటి 14 ఏళ్ల రికార్డు బ్రేక్ అయ్యే చాన్స్...
## స్టాక్ మార్కెట్ జోరు నేపథ్యంలో పబ్లిక్ ఆఫర్లు (ఐపీఓ) వెల్లువెత్తుతున్నాయి.




సెప్టెంబర్ నెలలో ఇష్యూల వర్షం కురవనుంది. 2010 సెప్టెంబర్‌లో అత్యధికంగా 15 ఐపీఓలతో రికార్డు నమోదైంది. ప్రస్తుతం ప్రైమరీ మార్కెట్లో జోరు చూస్తుంటే ఈ ఏడాది ఆ 14 ఏళ్ల రికార్డు బద్దలయ్యే అవకాశం కనిపిస్తోంది. వరుస ఐపీఓలతో సెప్టెంబర్ నెలలో స్టాక్ మార్కెట్ కళకళలాడనుంది. ఇప్పటికే గాలా ప్రెసిషన్ ఇంజనీరింగ్, బాజార్ స్టయిల్ రిటైల్ ఇష్యూలు పూర్తయ్యాయి. ఇంకా అనేక ఇష్యూలు నిధుల సమీకరణ బాటలో ఉన్నాయి. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్‌తో పాటు నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, గరుడా కన్‌స్ట్రక్షన్స్, మన్బా ఫైనాన్స్ సహా అనేక కంపెనీలు పబ్లిక్ ఇష్యూల మోత మోగించనున్నాయి. దీంతో 2010 సెప్టెంబర్ నెల 15 ఐపీఓల రికార్డు తుడిచిపెట్టుకుపోవచ్చనేది మార్కెట్ వర్గాల అంచనా. ఇన్వెస్టర్ల నుంచి పటిష్టమైన డిమాండ్‌కు సెకండరీ మార్కెట్లో నెలకొన్న ఉత్సాహం తోడవడంతో మరిన్ని కంపెనీలు ఐపీఓల బాట పట్టేందుకు దోహదం చేస్తోందని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు చెబుతున్నారు. 'వచ్చే కొన్ని వారాల్లో చాలా కంపెనీలు పబ్లిక్ ఇష్యూ సన్నాహాల్లో ఉన్నాయి. ఇటీవలి ఐపీఓలకు బలమైన డిమాండ్‌తో పాటు దేశీయ, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి నిధుల ప్రవాహం తగినంతగా ఉండటం కూడా దీనికి ప్రధాన కారణం'. మరోపక్క తాజా ఇష్యూలు లిస్టింగ్‌లోనూ, ఆ తర్వాత కూడా ఇన్వెస్టర్లకు మంచి లాభాలు పంచడం మార్కెట్లో మరింత జోష్ నింపుతోంది' అని కోటక్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ ఎండీ వి. జయశంకర్ పేర్కొన్నారు.

### విదేశీ పోర్ట్‌ఫోలియో నిధుల వెల్లువ...

ఈ ఏడాది ఇప్పటిదాకా విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) రూ.55,300 కోట్ల నిధులను ఐపీఓల్లో కుమ్మరించారు. మరోపక్క, సెకండరీ మార్కెట్లో రూ.2,700 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. రూ. 6,560 కోట్ల బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ భారీ ఇష్యూ 9న మొదలవుతోంది. దీని ప్రైస్ బ్యాండ్ రూ.66-70. టోలిన్స్ టైర్స్ రూ.230 కోట్ల నిధుల కోసం 9న మార్కెట్ తలుపుతడుతోంది. ఇక పీఎన్ గాడ్గిల్ జ్యువెల్లర్స్ రూ.228-240 ధరల శ్రేణితో ఈ నెల 10న ఐపీఓకు వస్తోంది. గతేడాది సెప్టెంబర్లో వచ్చిన రూ.11,893 కోట్ల విలువైన 14 ఐపీఓలే ఇటీవలి కాలంలో అత్యధికంగా నిలుస్తున్నాయి. 2024 ఆగస్ట్‌లో 10 కంపెనీలు రూ.17,076 కోట్ల నిధులను సమీకరించాయి. 'మెరుగైన వ్యాపారావకాశాల నేపథ్యంలో భారత కార్పొరేట్ సంస్థలు ప్లాంట్ల విస్తరణతో పాటు కంపెనీల కొనుగోళ్ల జోరు పెంచాయి. మరోపక్క, పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకు ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల గడువు ఆరు నెలలు మాత్రమే. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్నెల్ల గడువు సెప్టెంబర్‌తో ముగియనుంది. ఈలోపు ఐపీఓ పూర్తి చేయకపోతే, మళ్లీ ఆడిట్ చేయడంతో పాటు ఐపీవో ముసాయిదా దర ఖాస్తు పత్రాలను మా ర్చాల్సి ఉంటుంది. దీనివల్ల ఇష్యూ జాప్యానికి దారితీస్తుంది. అందుకే కంపెనీలు వరుసకడుతున్నాయి' అని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ రవి శంకర్ చెప్పారు.

### ఎగబడుతున్న ఇన్వెస్టర్లు..

లిస్టింగ్‌లో అసాధారణ లాభాలిస్తుండటంతో ఇటీవలి కాలంలో మార్కెట్లోకి ఏ ఐపీఓ వచ్చినా రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడిపోతున్నారు. ఈ నెల 4న ముగిసిన రూ.168 కోట్ల గాలా ప్రెసిషన్ ఇష్యూ 201 రెట్లు అధికంగా సబ్‌స్క్రయిబ్ అయింది. బాజార్ స్టయిల్‌కు 41 రెట్ల స్పందన లభించింది. అంతక్రితం ఎకోస్ మొబిలిలిటీకి 64 రెట్లు సబ్‌స్క్రిప్షన్ లభించింది. అంతేకాదు, ఇది 32 శాతం ప్రీమియంతో లిస్టయింది కూడా. ప్రీమియర్ ఎనర్జీస్ 87 శాతం, ఓరియంట్ టెక్నాలజీస్ 48 శాతం చొప్పున లిస్టింగ్ లాభాలను పంచాయి. ఆగస్ట్‌లో లిస్టయిన 8 ఐపీఓల సగటు లాభం 36 శాతం కావడం గమనార్హం. మార్కెట్ రికార్డులు, ఐపీఓల వరదతో కొత్తగా ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఆగస్ట్‌లో 41.4 లక్షల డీమ్యాట్ ఖాతాలు జత కావడంతో మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 17.1 కోట్లకు దూసుకెళ్లింది. ఇది ఆల్‌టైమ్ రికార్డు.

# లోపలికి తొంగిచూడొచ్చు

ఒంట్లో కణాలన్నింటినీ పారదర్శకంగా మార్చేసే ద్రావకాన్ని హీరో కనిపెడతాడు. దాని సాయంతో ఎవరికీ కన్పించకుండా ఎంచక్కా మాయమైపోతాడు. దీని స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సినిమాలు కూడా వచ్చాయి. తాజాగా సైంటిస్టులు అలాంటి ఆవిష్కరణే చేశారు! అది కూడా సాదాసీదా ఫుడ్ కలరింగ్ ఏజెంట్ సాయంతో!! దాని సాయంతో తయారు చేసిన సరికొత్త 'ద్రావకం' చర్మాన్ని పారదర్శకంగా మార్చేస్తోంది. దాంతో ఒంట్లోని అవయవాలన్నింటినీ మామూలు కంటితోనే భేషుగ్గా చూడటం వీలుపడింది. దీన్నిప్పటికే ఎలుకలపై విజయవంతంగా ప్రయోగించి చూశారు. ఈ ప్రయోగం మనుషులపైనా విజయవంతమైతే బయో జీవ రసాయన, వైద్య పరిశోధన రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టగలదని భావిస్తున్నారు...

### ఇలా సాధించారు...

టార్ట్రాజైన్ అనే మామూలు పసుపు రంగు ఫుడ్ కలరింగ్ ఏజెంట్‌ను నీళ్లలో కలపడం ద్వారా చర్మాన్ని మాయం చేసే ద్రావకాన్ని సైంటిస్టులు తయారు చేశారు. ఈ మేజిక్‌ను సాధించేందుకు ఆప్టిక్ రంగ పరిజ్ఞానాన్ని వాడుకున్నారు. పసుపు రంగు కలరింగ్ ఏజెంట్‌లోని అణువులు మామూలుగానైతే కాంతిని విపరీతంగా శోషించుకుంటాయి. ముఖ్యంగా నీలి, అతినీల లోహిత కాంతిని తమగుండా వెళ్లనీయవు. కానీ దాన్ని నీటితో కలిపిన మీదట వచ్చే ద్రావకం పూర్తిగా పారదర్శక ధర్మాలను కలిగి ఉంటుంది. దాన్ని చర్మంపై రుద్దితే దాని కణజాలాలకు కాంతి పరావర్తక సామర్థ్యం లోపిస్తుంది. దాంతో ద్రావకం లోపలికి ఇంకుతూనే చర్మం కన్పించకుండా పోతుంది! మరోలా చెప్పాలంటే 'మాయమవుతుంది'. ఈ ద్రావకాన్ని తొలుత కోడి మాంసంపై రుద్దారు. ఫలితం సంతృప్తికరంగా అన్పించాక ప్రయోగాత్మకంగా ఒక ఎలుకపై పరీక్షించి చూశారు. దాని తల, పొట్టపై ఉన్న చర్మం మీద ద్రావకాన్ని పూశారు. దాంతో ఆయా భాగాల్లో చర్మం తాత్కాలికంగా పారదర్శకంగా మారిపోయింది. ఫలితంగా తల, పొట్ట లోపలి




అవయవాలు స్పష్టంగా కన్పించాయి. ద్రావకాన్ని కడిగేసిన మీదట చర్మం ఎప్పట్లాగే కన్పించింది. పైగా ఈ ప్రక్రియలో ఎలుకకు ఎలాంటి హానీ కలగలేదు.

### రక్తనాళాలన్నీ కన్పించాయి

ఎలుకల తలపై ద్రావకం రుద్దిన మీదట మెదడు ఉపరితలం మీది రక్తనాళాలు మామూలు కంటికే స్పష్టంగా కన్పించాయి. అలాగే పొట్ట భాగంలోని అవయవాలు కూడా. "మౌలిక భౌతిక శాస్త్ర నియమాలు తెలిసినవారికి ఇదేమీ పెద్ద ఆశ్చర్యం కలిగించదు. కానీ ఇతరులకు మాత్రం అచ్చం అద్భుతంగానే తోస్తుంది" అని అధ్యయన సారథి, యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జిహావో యూ అన్నారు. "పొట్టపై ఈ ద్రావకాన్ని రుద్దితే చాలు. పొద్దుటినుంచీ ఏమేం తిన్నదీ స్పష్టంగా కన్పిస్తుంది. చూడటానికి చాలా సింపులే గానీ, ఈ పద్ధతి చాలా ఎఫెక్టివ్" అని వివరించారు. అయితే దీన్నింకా మనుషులపై ప్రయోగించాల్సి ఉందని ఆయన చెప్పుకొచ్చారు.

### లాభాలెన్నో...

మనుషులపై గనక ఈ ప్రక్రియ విజయవంతమైతే వైద్యపరంగా ఎనలేని లాభాలుంటాయని సైంటిస్టులు చెబుతున్నారు. రక్తం శాంపిళ్ల సేకరణ, రోగి ఒంట్లోకి అవసరమైన ఫ్లూయిడ్స్ ఎక్కించడం వంటివి మరింత సులభతరం అవుతాయి. ముఖ్యంగా రక్తనాళాలు దొరకడం కష్టంగా మారే వృద్ధులకు ఇది వరప్రసాదమే కాగలదు. చర్మ క్యాన్సర్ వంటివాటిని తొలి దశలోనే గుర్తించడం సులువవుతుంది. ఫొటోడైనమిక్, ఫొటోథర్మల్ థెరపీల వంటి కణజాల చికిత్సల్లోనూ ఇది దోహదకారిగా మారుతుంది. లేజర్ ఆధారిత టాటూల నిర్మూలన మరింత సులువవుతుంది.

### కొన్నిపద్ధతులున్నా

కణజాలాలను పారదర్శకంగా మార్చేందుకు ప్రస్తుతం పలు ద్రావకాలు అందుబాటులో ఉన్నా అవి ఇంత ప్రభావవంతమైనవి కావు. పైగా పలు డీహైడ్రేషన్, వాపులతో పాటు కణజాల నిర్మాణంలోనే మార్పుల వంటి సైడ్ ఎఫెక్టులకు దారి తీస్తాయి. టార్ట్రాజైన్ ద్రావకంతో ఈ సమస్యలేవీ తలెత్తలేదు. అయితే టార్ట్రాజైన్ మనుషులకు హానికరమంటూ తినుబండారాల్లో దీని వాడకాన్ని అమెరికాలో పలువురు కోర్టుల్లో సవాలు చేశారు. దీన్ని చిప్స్, ఐస్‌క్రీముల్లో వాడతారు.కొసమెరుపు: ఇన్విజిబుల్ మ్యాన్ నవల్లో మాదిరిగా మనిషిని పూర్తిగా మాయం చేయడం ఇప్పుడప్పట్లో సాధ్యపడేలా లేదు. ఎందుకంటే టార్ట్రాజైన్ ద్రావకం ఎముకలను పారదర్శకంగా మార్చలేదట.

## వర్షాలతో నష్టపోయిన ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటాం..



**హైదరాబాద్, :** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం జరిగిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. వర్షాలకు నష్టపోయిన రైతులు జిల్లాలపై అధికారులతో రివ్యూ చేశామని ఆయన తెలిపారు. తెలంగాణలో 8 జిల్లాలకు తీవ్రమైన ప్రభావం పడిందని, ఇరిగేషన్ అధికారులతో పోలీస్ శాఖతో జిహెచ్ఎంసి సిబ్బందితో సమావేశం నిర్వహించామన్నారు. వర్షాలతో ప్రాణాలు కోల్పోయిన వారికి సహాయం చేయాలని నిర్ణయించామని, నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు శ్రీధర్ బాబు. అత్యవసర పరిధిలో తప్ప బయటకి ఎవరు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులందరూ కూడా ఫీల్డ్ లో ఉండి పరిస్థితులను సమీక్షించాలన్నారు శ్రీధర్ బాబు. విద్యుత్తు, రహదారులు, రోడ్డు నిర్మాణాలను వెంటనే పునర్ధించాలని కోరామని, రాష్ట్రస్థాయిలో డిజాస్టర్ బృందాన్ని ఏర్పాటు చేయాలనీ నిర్ణయించామని ఆయన తెలిపారు. అంతేకాకుండా..'పది బృందాలను అత్యవసర పరిస్థితుల్లో వాడుకోవాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నాడు.. వర్షాలతో నష్టపోయిన ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటాం.. ప్రతి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మాట్లాడారు.. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు.. విపత్కర పరిస్థితులను రాజకీయం చేయడం సరైనది కాదు. ఖమ్మంలో తీవ్ర ప్రభావం ఉండడం వలన మంత్రి తుమ్మల డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అక్కడే ఉన్నారు.. ఇలాంటి సమయంలో టిఆర్ఎస్ పార్టీ రాజకీయం చేయడం సరికాదు. హరీష్ రావు, కేటీఆర్ బుద్ధి ఇప్పటికైనా మార్చుకోవాలి. ప్రభుత్వ యంత్రాంగం తో పాటు ప్రతిపక్ష నేతలు కూడా పాల్గొనాలి.. హరీష్ రావు కేటీఆర్ ముందుకు రండి ప్రజలపై అభిమానం ప్రేమ ఉంటే అధికారులతో కలిసి సహాయం అందించండి. ప్రధాని నరేంద్ర మోడీని కూడా రాష్ట్రం లో పర్యటించాలని ముఖ్యమంత్రి కోరాడు. వర్షాలతో నష్టపోయిన రైతులను ఇల్లు కోల్పోయిన వారికి కలెక్టర్లు అంచనా వేసి రివ్యూ ఇవ్వాలి కోరాం.. వర్షాలతో ఇప్పటివరకు 16 మంది చనిపోయినట్టు రిపోర్టు వచ్చింది.' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## జగన్ చేసిన అతిపెద్ద తప్పు అదే!



**అమరావతి,:** భారీ వర్షాలతో తెలుగు రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. సోమవారం తెలంగాణలో వర్షం కాస్త తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఏపీలో మాత్రం గ్యాప్ ఇవ్వకుండా దంచి కొడుతుంది. దీంతో ఈ వర్షాలపై నేడు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ స్పందించారు. నేడు రాజమహేంద్రవరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్షాలు, వరదల గురించే కాక ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును అరెస్టు చేయడం జగన్ చేసిన అతి పెద్ద తప్పు అని ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఏపీలో అధికారం మారేందుకు ఇదే బలమైన కారణమన్నారు. చంద్రబాబు చట్టం ప్రకారం నడుచుకునే వ్యక్తి అని.. కక్ష సాధింపు చర్యలు ఎప్పటికీ మంచిది కాదన్నారు. మార్గదర్శి కేసు విషయంలో బాధితులకు చంద్రబాబు న్యాయం చేస్తారని అనుకున్నానని.. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రభుత్వం దాఖలు చేసిన ఆఫిడవిట్ ని చంద్రబాబు ప్రభుత్వం విత్ డ్రా చేయడం దారుణం అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం చేసిన అతిపెద్ద తప్పు ఇదేనన్నారు ఉండవల్లి. ఈ నెల 11వ తేదీన మార్గదర్శి కేసు విషయంలో ఉన్న వాయిదాలో ఏపీ సర్కార్ అఫిడవిట్ వేయాలని భావిస్తున్నానన్నారు. కక్ష సాధింపు చర్యల వల్ల అధికారుల తీరు మారనుందని.. భవిష్యత్తులో ముఖ్యమంత్రిల మాటలను ఐపీఎస్ అధికారులు వినే అవకాశం లేదన్నారు. అధికారులపై కేసులు పెట్టే అంశంపై జగన్ తప్పు చేశారని గుర్తు చేశారు. ఆ తప్పును చంద్రబాబు చేయకూడదని కోరారు.

## మరో 31 రైళ్లు రద్దు.. 13 రైళ్లు దారి మళ్లింపు..



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి.. ఈ నేపథ్యంలో.. దక్షిణ మధ్య రైల్వే పెద్ద సంఖ్యలో రైళ్లను రద్దు చేస్తూ వస్తుంది.. కొన్ని రైళ్లను రద్దు చేస్తే.. మరికొన్ని సర్వీసులను దారి మళ్లిస్తుంది.. ఇంకా కొన్ని రైళ్లను తాతాల్కికంగా రద్దు చేసింది.. అయితే, తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాల కారణంగా ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే పరిధిలో450 రైళ్లు రద్దు చేయగా.. తాజాగా మరో 31 ట్రైన్‌లు రద్దు చేసింది సౌత్ సెంట్రల్ రైల్వే.. ఇక, మరో 13 రైళ్లను దారి మళ్లించారు అధికారులు.. ఇప్పటి వరకు 153 పైగా రైళ్లు దారి మళ్లించగా.. తాత్కాలికంగా 20కి పైగా రైళ్లను రద్దు చేసింది దక్షిణ మధ్య రైల్వే.. ఇక, విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో సౌత్ సెంట్రల్ రైల్వే తాజాగా రద్దు చేసిన 31 రైళ్లు.. దారి మళ్లించిన 13 రైళ్ల వివరాలు కింది టేబుల్స్‌లో చూడొచ్చు..

## స్కూళ్లకు సెలవులపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



హైదరాబాద్: వర్షాలు, వరదల నేపథ్యంలో పాఠశాలలకు సెలవులపై జిల్లాల కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో రూ.5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేసినట్టు తెలిపారు. కేంద్రం తక్షణమే రూ.2 వేల కోట్లు కేటాయించాలని కోరారు. అందుకు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృషి చేయాలన్నారు. వరద ప్రభావిత జిల్లాలైన సూర్యాపేట, మహబూబాబాద్‌కు తక్షణ సాయంగా రూ.5 కోట్ల చొప్పున విడుదల చేస్తున్నామన్నారు. అటు రాష్ట్రంలో వరదలపై బీఆర్ఎస్ బురద రాజకీయం చేస్తోందని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఒకాయన ఫాంహౌస్‌లో ఉంటే.. ఇంకొకాయన అమెరికాలో ఉండి ట్విటర్‌లో పోస్టులు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. బెయిల్ కోసం 20 మంది ఎమ్మెల్యేలు ఢిల్లీ వెళ్తారు కానీ వరద బాధితులను పరామర్శించరా అని ప్రశ్నించారు. మూడు రోజులుగా తాను నిద్ర లేకుండా సమీక్ష నిర్వహిస్తున్నానని, మంత్రులంతా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని వెల్లడించారు. సీఎం రేవంత్ ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. పాలేరులోని నాయకన్‌గూడెంలో వరదలకు దెబ్బతిన్న రోడ్డును ఆయన పరిశీలించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో స్థానికులతో ఆయన మాట్లాడే అవకాశం ఉంది.

## తెలంగాణలో వరద సహాయక చర్యలపై హరీష్‌రావు ట్వీట్





తెలంగాణలో వరద సహాయక చర్యలపై మాజీ మంత్రి హరీష్‌రావు.. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేశారు. రాష్ట్రంలో కుండపోతగా కురిసిన వర్షాలకు ప్రజలు కష్టాల్లో ఉన్నారని, సహాయక చర్యల కోసం ఆర్తిగా ఎదురుచూస్తున్నారని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇంట్లో వరద నీరు.. కళ్లల్లో ఎడతెగని కన్నీరు ప్రవహిస్తుందన్నారు. వరద సృష్టించిన విలయాన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొంతకాలం శుష్క రాజకీయాలు, కూల్చివేతలను ఆపి బాధితులను ఆదుకోవడంపై సంపూర్ణంగా దృష్టి కేంద్రీకరించాలని హరీశ్‌రావు సూచించారు. ఇప్పటికే తక్షణ సహాయ చర్యలు అందలేదని జనం తమ ఆవేదన, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతాయుతంగా మనసుపెట్టి చర్యలు తీసుకోవాలని, వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. అసలే రాష్ట్రం విష జ్వరాలతో విలువిలలాడుతున్నది. వరదల వల్ల మరింత విజృంభించే ప్రమాదం ఉంది. అన్ని శాఖలు అప్రమత్తం కావాలి. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# మానవ సృష్టి ఉల్కాపాతం

### డైమార్ఫోస్ నుంచి రాళ్లు, దుమ్ము ధూళి పదేళ్లలో భూమిపైకి చేరుకొనే అవకాశం

### ప్రమాదం లేదంటున్న పరిశోధకులు




ప్రపంచ చరిత్రలో మానవులు సృష్టించిన మొట్టమొదటి ఉల్కాపాతం(మీటియోర్)గా డైమార్ఫోస్ ఉల్కపాతం రికార్డుకెక్కబోతోందని అంతరిక్ష పరిశోధకులు చెబుతున్నారు. భూగోళం వైపు దూసుకొస్తూ ముప్పుగా మారిన గ్రహశకలాలను దారి మళ్లించడానికి అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' సైంటిస్టులు డబుల్-అస్టరాయిడ్ రీడైరెక్షన్ టెస్టు(డార్ట్) నిర్వహించారు. ఈ ప్రయోగం కోసం డైమార్ఫోస్ అనే గ్రహశకలాన్ని (అస్టరాయిడ్) ఎంచుకున్నారు. నిజానికి ఈ అస్టరాయిడ్‌తో భూమికి ముప్పు లేనప్పటికీ ప్రయోగానికి అనువుగా ఉండడంతో ఎంపిక చేశారు. 'డార్ట్'లో భాగంగా 2021 నవంబర్ 24న స్పేస్‌క్రాఫ్ట్‌ను ప్రయోగించారు. ఇది 2022 సెప్టెంబర్ 26న భూమికి 1.1 కోట్ల కిలోమీటర్ల మైళ్లు) దూరంలో ఉన్న డైమార్ఫోస్‌ను గంటకు 13,645 కిలోమీటర్ల వేగంతో విజయవంతంగా ఢీకొట్టింది. దాంతో ఆ గ్రహశకలం దారిమళ్లింది. భవిష్యత్తులో గ్రహశకలాల నుంచి భూమికి ముప్పు తప్పించడానికి డార్ట్ ప్రయోగం దోహదపడింది. 10 లక్షల కిలోల రాళ్లు, దుమ్ము ధూళి: నాసా స్పేస్‌క్రాఫ్ట్ అత్యంత వేగంగా ఢీకొట్టడంతో డైమార్ఫోస్ నుంచి చిన్నచిన్న రాళ్లు, దుమ్ము ధూళీ వెలువడుతున్నట్లు గుర్తించారు. 2 మిలియన్ పౌండ్లకు (10 లక్షల కిలోలు) పైగా బరువైన రాళ్లు, దుమ్ము ధూళి వెలువడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వీటిని దాదాపు 7 రైలు పెట్టెల్లో నింపొచ్చు. వీటిలో కొన్ని ఇసుక పరిమాణంలో, మరికొన్ని సెల్‌ఫోన్ పరిమాణంలో ఉంటాయని చెబుతున్నారు. అయితే, డైమార్ఫోస్ నుంచి వెలువడిన రాళ్లు, ధూళి చివరకు ఎక్కడికి చేరుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది. ఇవి మరో 30 సంవత్సరాల్లోగా భూమి, అంగారక గ్రహాల సమీపంలోకి చేరుకుంటా యని చెబు తున్నారు. కొన్ని రాళ్లు, ధూళి మరో ఏడేళ్లలో అరుణ గ్రహానికి చేరే అవకాశం ఉందని అంటున్నారు. మరో పదేళ్లలో చిన్నపాటి రాళ్లు భూవాతావరణంలోకి ప్రవేశిస్తాయని అంచనా వేస్తున్నా రు. చాలా చిన్నవి కావడంతో ఇవి భూమి ని ఢీకొట్టినా ఎలాంటి ప్రమాదం ఉండదని భరో సా ఇస్తున్నారు. డైమార్ఫోస్ నుంచి వెలువడిన రాళ్లు, ధూళి ఉల్కాపాతాలుగా మారి భూమి, అంగారక గ్రహంపైకి చేరడం 100 సంవత్సరాలపాటు కొన సాగుతుందని ఇటలీలోని పాలిటెక్నిక్ యూనివర్సిటీ ఆఫ్ మిలన్‌కు చెందిన డీప్-స్పేస్ అస్ట్రోడైనమిక్స్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ గ్రూప్ పోస్టు డాక్టోరల్ పరిశోధకుడు అసెన్సియో చెప్పారు.

# ప్రజల బాగు కోరిన పాలకుడు




ముఖ్యమంత్రి పదవిని లక్కీ లాటరీలా పొందినవారు కొందరు, పైరవీలతో చేజిక్కించుకున్నవారు కొందరు, తెలివిగా పావులు కదిపి సాధించినవారు కొందరు... ఈ కేటగిరీల్లో కాంగ్రెస్ ఏలుబడిలోని రాష్ట్రాల్లో ఎందరినో చూశాం. పూర్తి ప్రజాదరణతో ఒకే ఒక్కడై నిలిచి, గెలిచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించిన వ్యక్తి... కాదు శక్తి... డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మాత్రమే! జమ్మలమడుగులో పుట్టి, స్వగ్రామం పులివెందులలో, బళ్లారిలో చదివి, గుల్బర్గాలో మెడిసిన్ చేసి డాక్టరుగా పులివెందులలో రూపాయి డాక్టరుగా ఊరి జనానికి చేరువయ్యారు. చిన్ననాటి నుండీ గాంధీ, నెహ్రూలపై పెరుగుతూ వస్తున్న అభిమానం ఆయనను కాంగ్రెస్‌కు చేరువ చేసింది. పులివెందుల డిగ్రీ కాలేజీ స్థాపించి విద్యాభివృద్ధికీ, 20 పడకల ఆసుపత్రి నిర్మించి, పేదలకు ఉచిత వైద్యం చేసి ఊరి చుట్టుపక్కల ప్రజలకూ దగ్గరయ్యారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడై 1978లో కాంగ్రెస్ చీలిక రాగా 'రెడ్డి కాంగ్రెస్' ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికయ్యారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రతిసారీ గెలుస్తూ వచ్చారు. యువజన సర్వీసులు, ఎక్సైజ్, విద్యా శాఖలకు మంత్రిగా పనిచేశారు. రెండుసార్లు పీసీసీ అధ్యక్షుడిగా వ్యవహరించారు. 1999 అసెంబ్లీ ఎన్నికల్లో తన నాయకత్వంలో 91 స్థానాలు గెలుచుకుని ప్రతిపక్ష నాయకుడిగా సత్తా చాటారు. 2004 ఎన్నికలకు ఏడాది ముందు జనంలోకి వెళ్ళారు. ఆ ఏడాది ఏప్రిల్ 3న రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో పాదయాత్రకు శ్రీకారం చుట్టి, ఆంధ్రప్రదేశ్ చివరి గ్రామం ఇచ్ఛాపురం వరకూ దాదాపు 1600 కిలోమీటర్లు వైఎస్ పాదయాత్ర చేశారు. దారి పొడవునా, గ్రామ గ్రామాన ప్రజల కష్టనష్టాలను కళ్ళారా చూశారు. చెవులారా విన్నారు. భగ్గున మండుతున్న ఎండల్లో కాలినడకలో ప్రజలు ఎన్నెన్ని అవస్థలు పడుతున్నారో గమనించారు. ఓ పక్క కరువు, మరోవంక గంజినీళ్లకు కూడా నోచుకోని అభాగ్యులు, విద్యుత్ కొరత వల్ల బోర్లు పనిచేయక అచేతనులైన రైతన్నల దౌర్భాగ్య స్థితి, నిరుద్యోగుల నిస్తేజం... ఇవన్నీ ఆయనను కొత్త మనిషిగా తీర్చిదిద్దాయి. 'ఇందిరమ్మ రాజ్యం' తెస్తాననీ, అన్ని కష్టాల నుంచి గట్టెక్కిస్తాననీ ప్రజలకు మాటిచ్చారు. నమ్మకం కలిగించారు. వ్యవసాయ ప్రధానమైన గ్రామీణ ప్రజలకు విద్యుత్ చార్జీలు భారం కావడం, ఎప్పుడు వస్తుందో, పోతుందో తెలియని కరెంటు సరఫరా ప్రాథమిక అవరోధంగా గుర్తించి 'ఉచిత విద్యుత్' హామీ ఇచ్చి ముఖ్యమంత్రిగా తొలి సంతకం ఆ ఫైలు పైనే చేస్తానన్నారు. సరిగా పండక, అరకొర దిగుబడి తెగనమ్మితే పెట్టుబడి ధర కూడా రాక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్న వార్తలు విని, చదివి ఆయన చలించి పోయారు. వివిధ వర్గాల ప్రజల జీవన్మరణ సమస్యలను ఎలాగైనా సరే పరిష్కరించాలని నిశ్చయించుకున్నారు. పాదయాత్ర క్రమంలో రాజమండ్రి నగరం వచ్చాక తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మూడు రోజుల విశ్రాంతి అనంతరం మళ్ళీ నిర్విరామంగా ఇచ్ఛాపురం వరకూ నడక సాగించి, 64 రోజుల పాదయాత్ర (3 రోజుల విరామంతో కలిపి 67 రోజులు) లక్ష్యం పూర్తి చేశారు. అంతలో 2004 ఎన్నికల నగారా మోగింది. వైఎస్ హైదరాబాద్ తిరుగు పయనమయ్యారు. అంతకు పదేళ్ళ ముందు 1994 ఎన్నికల్లో ఎన్టీఆర్ అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారు. కొద్దికాలానికే ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుణ్ణి చేసి, తెలుగుదేశం పార్టీని హైజాక్ చేసి, ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నారు చంద్రబాబు. అలాంటి చంద్రబాబు బీజేపీ ఆసరా తోడై, 1999లో మళ్ళీ అధికార పగ్గాలు చేపట్టారు. ప్రజలంటే గౌతె ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 2004 మే 14న హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో ప్రజా సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు వైఎస్. ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం చేశారు. అది మొదలు ప్రజలకు ఎలా మేలు చేయాలన్న ఆలోచన తప్ప ఆయనకు మరొకటి లేదు. రైతులకు సహకార రుణమాఫీ కోసం కేంద్రాన్ని ఒప్పించారు. పీకల లోతు అప్పుల్లో మునిగి ఉన్న రైతులకు రుణ విముక్తి కలిగించారు. 'ఆరోగ్యశ్రీ'తో అత్యంత ఖరీదైన వైద్యాన్ని నిరుపేదలకు అందించారు. పేదరికం కారణంగా పౌష్టికాహార లోపంతో గుండెజబ్బుల బారిన పడిన పసిపిల్లలకు ఉచిత శస్త్రచికిత్సలు చేయించారు. '108 వాహనం' ద్వారా అత్యవసర అంబులెన్సు వాహనాలను రాష్ట్రమంతటా అందుబాటులోకి తెచ్చారు. బీసీ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య కోసం 'ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్' పథకాన్ని ప్రవేశపెట్టారు. ముస్లిమ్ మైనారిటీ విద్యార్థులకు 4 శాతం రిజర్వేషన్లతో ఇంజనీరింగ్ విద్యను అందించారు. 'జలయజ్ఞం'తో భారీ, మధ్యతరహా, చిన్నతరహా సాగునీటి ప్రాజెక్టులను రాష్ట్రం నలుమూలలా విస్తరించే పథకాలకు శ్రీకారం చుట్టారు.



కోటి ఎకరాల సాగుభూమితో రాష్ట్రం అన్నపూర్ణగా విరాజిల్లాలని పట్టుదలతో కృషి చేసారు. అంతకు ముందు నామమాత్రంగా ఉండే వికలాంగ, వృద్ధాప్య పింఛన్లను ఇబ్బడిముబ్బడిగా పెంచారు. ఎస్సీ, ఎస్టీ పథకాల రుణమాఫీతో ఊరట కలిగించారు. 'ఇందిరమ్మ ఇళ్ల'ను 'ఇందిరమ్మ ఊళ్ళు' అనేలా గణనీయంగా నిర్మించారు. ప్రకృతి కూడా పరవశించిందేమో... హర్షాతిరేకంతో వర్షాలను చాలినంతగా రాష్ట్రమంతటా కురిపించింది. గ్రామదేవతల, దేవాలయ ఉత్సవాలు ఊరూరా పునః ప్రారంభమయ్యాయి. దేశం ఆంధ్రప్రదేశ్ వైపు తల తిప్పి చూడసాగింది. కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు సైతం 'ఆరోగ్యశ్రీ'తో పాటు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన మరికొన్ని పథకాలను తమ రాష్ట్రంలో అమలు చేశారు. 2009 ఎన్నికల్లోనూ వైఎస్ నేతృత్వంలో కాంగ్రెస్ అధికారం కైవసం చేసుకుంది. రెండోసారి ముఖ్యమంత్రిగా అధికార పీఠాన్ని అధిష్ఠించి, మరింత జాగరూకతతో సాగుతూ, పథకాల అమలు తీరు ఎలా ఉందో ప్రజల నుండి నేరుగా తెలుసుకోవాలన్న కోరికతో 'రచ్చబండ' ప్రవేశపెట్టారు. తొలి సమావేశానికి హాజరవడానికి హెలికాప్టర్‌లో చిత్తూరు జిల్లాకు పోయే క్రమంలో వాతావరణం ప్రతికూలించింది. కంట్రోల్ రూముతో సంబంధాలు తెగిపోయాయి. మరునాడు ఊహించని విషాద వార్త వెల్లడైంది. 'నల్లమల అడవుల్లో హెలికాప్టర్ కూలిపోయింది. వైఎస్ ఇకలేరు'! ఈ వార్తను తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా సుమారు 700 గుండెలు ఆగిపోయాయి. ఇంతగా ప్రేమను పొందిన నాయకుడు చరిత్రలో మరొకరు లేరు. 2009 సెప్టెంబరు 3వ తేదీ జన హృదయ విజేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఇక లేరని లోకానికి తెలిసిన రోజు. అదే రోజు గణేశ నిమజ్జనం. 'గణేశ్ మహరాజ్‌కీ జై', 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో, పిల్లలు, పెద్దలు సహా అశేష జనసందోహంతో, నృత్యాలు, ఆటపాటలు, టపాసుల, డప్పులు, ఆర్కెస్ట్రాల కోలాహలంతో 24 గంటలపాటు నిర్విరామంగా సాగాల్సిన హైదరాబాద్ గణేశ్ నిమజ్జనోత్సవం అంతే జనంతో నిర్వికారంగా, ఎటువంటి ఆర్భాటం లేకుండా ఒక మహా మౌనప్రదర్శన అన్నట్టుగా సాగిపోయింది. లెక్కకు మిక్కిలిగా పూనుకున్నా జరగదనిపించే ఆ సంఘటన ఆ జననేత పట్ల గొప్ప గౌరవానికి తార్కాణం. 'పథకాలంటే ఇవీ, పరిపాలన అంటే ఇదీ, పాలకుడంటే ఇలా...' అని మామూలు వ్యక్తుల నుండి మేధావుల దాకా అనుకునేలా సాగిన ఆయన రాష్ట్ర నాయకత్వ హయాం 'న భూతో న భవిష్యతి!'

# ప్రమాదంలో ప్రాజెక్టు కాల్వలు



మహబూబ్నగర్ : ఎగువన నుంచి భారీ వర్షాలు కురుస్తుండటం కృష్ణానది పొంగిపొర్లుతూ శ్రీశైలం ప్రాజెక్టుకు వరదనీరు పోటెత్తుతోంది. దాంతో కృష్ణానదీ సమీప వాసులు బిక్కుమక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. 2009 తర్వాత ఇంత భారీ వరదలు ఎప్పుడూ రాలేదు. ఒకే రోజూ ఆరు లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండటంతో గంట గంటకు కృష్ణానది పొంగి పరవళ్లు తొక్కుతోంది. వరదలతో పాటు కాల్వల నుంచి నీరు ప్రమాదంలో ప్రవహిస్తోంది. కాల్వలు తెగి పంట పొలాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలో ఉండే కృష్ణా పరిధిలోని సోమశిల, మల్లేశ్వరం, పాతాలగంగ, బీచుపల్లి తధితర ప్రాంతాల్లో వరద ఉధృతి పెరగడంతో చేపల వేటపై నిషేధం విధించారు. సమీపంలోని వ్యవసాయ పొలం పనులు చేసుకునే రైతులు సైతం కృష్ణానది ఉధృతితో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు వరద వచ్చి పంటలు ధ్వంసం అయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బిజ్నపల్లి మండలం లట్టుపల్లి గ్రామంలోని కెఎల్ఐడీ -1 అధిక వరదలకు తెగి సుమారు 3వందల ఎకరాలు పత్తి, కంది పంటలు ధ్వంసం అయ్యాయి. కల్వకుర్తి, కోడేరు పరిధిలోని కాల్వల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కృష్ణానదిలో సెకనుకు 2213 మీటర్ల నీటి ప్రవాహం ఉంటుంది. దేశంలోనే అతి పొడవైన నదిగా కృష్ణకు పేరుంది. సముద్రమట్టానికి 1337 మీటర్ల ఎత్తున మహారాష్ట్రలోని మహాబలేశ్వరం దగ్గర చిన్న పాయగా మొదలయిన ఈ నది.. కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను సస్యశ్యామలం చేస్తూ.. 14 వందల కిలోమీటర్లు ప్రవహిస్తోంది. ఇందులో దుందుబీ నదితో సహా 120 ఉపనదులు కలుస్తాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నారాయణపేట కృష్ణ మండలం తంగెడి తగ్గర కృష్ణానది అడుగుపెడుతుంది. కాగా, వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల కృష్ణ, తుంగభద్ర, బీమా నదులు పొంగి పొర్లుతున్నాయి. నదిలోకి సుమారు నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు శ్రీశైలం రిజర్వాయరులోకి చేరుతోంది. నారాయణపూర్ నుంచి 1.30 లక్షల క్యూసెక్కులు, అల్మట్టి నుంచి 1,78,574 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దాంతో తుంగభద్రకు 34,983 క్యూసెక్కులు, శ్రీశైలానికి 4 లక్షల క్యూసెక్కులు, నాగార్జున సాగర్కు 2,95,390 క్యూసెక్కుల నీటిని వదలుతున్నారు. ఈసారి అత్యధికంగా 8 లక్షల క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి వచ్చి చేరింది. గంట గంటకు నీరు పెరుగుతుండటంతో సమీప ప్రజలు భయంతో జీవనం సాగిస్తున్నారు. మల్లేశ్వరం, సోమశీల, పాతాళగంగ తదితర ప్రాంతాల ప్రజలు కృష్ణ ఉగ్రరూపంతో బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా చేపల వేటకు వెళ్లే వారి పరిస్థితి దయనీయంగా మారింది. నదుల నీటిని లిఫ్టుల ద్వారా పంట పొలాలు, చిన్న రిజర్వాయర్లకు తరిలిస్తున్నారు. ముఖ్యంగా కెఎల్ఐ ద్వారా సాగు నీటి కోసం కాల్వల నుంచి నీటిని వదలుతున్నారు. గతంలో కల్వకుర్తి మండల పరిధిలోని కెఎల్ఐ కాల్వ తెగి వందల ఎకరాల పంట నష్టపోయింది. తాజాగా బిజనపల్లి మండలం లట్టుపల్లి దగ్గర కెఎల్ఐ డీ తెగిపోయి సుమారు 4 వందల ఎకరాలు నీట మునిగింది. పత్తి, వరి, జొన్న మక్క, మిరప పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇంకా కోడేర్ మండల పరిధిలోని కెఎల్ఐ మెయిన్ కాల్వలో నీళ్లు నిండుగా వస్తున్నాయి. గతంలోనే ఇక్కడ కాల్వ తెగి పంటలు దెబ్బతిన్నాయి. ఈసారి అటువంటి ప్రమాదం రాకుండా జాగ్రతలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. అధిక వరదల దృష్ట్యా అధికారులు అప్రమతం కావాలి జిల్లాలో అధిక వర్షాలకు పంటలకు భారీ నష్టం వాటిల్లింది. దాంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటపొలాలు పరిశీలించి పంటనష్టం అంచనాలను తయారు చేసి రైతులను ప్రభుత్వం అదుకోవాలి. కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com